RNI Reg-No. APTEL/2005/15854

# నేటి మనదేశం

NETIMANADESAM TELUGU DAILY
తెలుగు దినపత్రిక
Simultaneously published from Visakhapatnam, Vijayawada, Tirupati & Hyderabad
Website : https://netimanadesam.com/
సంపుటి : 21 సంచిక : 54 విశాఖపట్నం సంపాదకులు : కె.ఎస్.రంగశాయి సోమవారం 06-04-2026 పేజీలు :8 వెల : రూ.1-00

## దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదు

**- సీట్లు కోల్పోతామన్న వాదనలో అర్థం లేదు**
**- కేరళ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ**



**తిరువనంతపురం,ఏప్రిల్ 05 (నేటి మనదేశమ్):** జనాభా నియంత్రణతో దక్షిణాది రాష్ట్రాలు లోక్‌సభ స్థానాలు కోల్పోతాయంటూ చేస్తున్న వాదనల్లో నిజం లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. కొందరు కావాలనే ఈ వాదనను తెరపైకి తెచ్చారని అన్నారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయెన్స్ అధికారంలోకి వస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఎల్డీఎఫ్ ఉద్వాసనకు కౌంట్‌డౌన్ మొదలైందని చెప్పారు. తిరువళ్లలో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోదీ మాట్లాడుతూ, కేరళ అభివృద్ధిపై కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ కూటమి ఎన్నడూ దృష్టి పెట్టలేదని, 2004-2014 మధ్య కేరళ అభివృద్ధికి అప్పటి కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వం కేటాయించిన మొత్తం కంటే తమ ప్రభుత్వం ఎక్కువ కేటాయించిందని చెప్పారు. 'ఇంతకుముందు కూడా ఇక్కడకు వచ్చాను. కానీ ఈసారి అన్నివైపుల నుంచి మార్పు కోరుతున్న బలమైన సంకేతాలు కనిపిస్తున్నాయి. కేరళలో అతిపెద్ద మార్పు రాబోతోంది. తొలిసారి బీజేపీ-ఎన్డీయే ప్రభుత్వం కేరళలో అధికారంలోకి రాబోతోంది' అని మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఎల్డీఎఫ్-యూడీఎఫ్ ప్రభుత్వాలు ఎప్పుడూ ఈ ప్రాంతం గురించి పట్టించుకోలేదని, రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని, చాలా ఏళ్లుగా ఒక్క ప్రధాన బ్రిడ్జి కూడా నిర్మించ లేదని, మెడికల్ కాలేజీ తరువాయి 2లో..

## ట్రంప్ నియంత్రణలో మోదీ, ఆయన నియంత్రణలో పినరయి... రాహుల్ విసుర్లు



**ఇడుక్కి, ఏప్రిల్ 05 :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ (ఘుప్త్రబశ్రీ ష్త్రుఅస్త్రఆ) మరోసారి విమర్శలు గుప్పించారు. నరేంద్ర మోదీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నియంత్రణలో ఉన్నారని, అత్యంత అవమైనకరమైన విషయం ఏమిటంటే ట్రంప్‌ను 'సర్' అని ఆయన పిలుస్తారని చెప్పారు. మోదీ ఇంకా బ్రిటిష్ కాలంలో ఉన్నానని అనుకుంటున్నారని విమర్శించారు. మోదీని ట్రంప్ నియం త్రిస్తున్నట్టే పినరయి విజయన్‌ను మోదీ నియం త్రిస్తున్నారని అన్నారు. కేరళంలోని ఇడుక్కిలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో రాహుల్ మాట్లాడుతూ, బీజేపీతో లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ాణఖీ) కుమ్మక్కయిందని ఆరోపించారు. 'బీజేపీ, ఆర్ఎస్ఎస్, లెఫ్ట్ ఫ్రంట్ మధ్య సంబంధాలను ఇవాళ ప్రతి ఒక్కరూ చూడొచ్చు. లెఫ్ట్ ఫ్రంట్‌లో సిద్ధాంతాల కోసం ఎళ్లతరబడి పనిచేసిన అవకాశ వాదులు కాని కొందరు ఇప్పుడు తమను పార్టీ వంచించిందని ఆవేదన చెందుతున్నారు' అని రాహుల్ తెలిపారు. బీజేపీ-ఆర్ఎస్ఎస్‌తో కుమ్మక్కయి నందునే ఎల్‌డీఎఫ్ తన వామపక్ష భావజాలాన్ని కోల్పోయిందన్నారు. కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ ఎప్పుడూ సైద్ధాంతిక ప్రత్యర్థిగా ఎల్‌డీఎఫ్‌తో పోరాడేదని, ఇప్పుడు ఎల్డీఎఫ్ మారిపోయిందని, ఎల్‌డీఎఫ్‌లో 'లెఫ్ట్' అనేదే లేదని, ఎన్నికల తర్వాత అందులో ఏదీ మిగలదని అన్నారు. తరువాయి 2లో..

## అమరావతి నిర్మాణంలో జాప్యం సహించను

**- చకచకా పనులు సాగి తీరాల్సిందే**
**- అధికారులు, కాంట్రాక్ట్ సంస్థలకు ఆదేశం**
**- అమరావతి చరిత్రలో అందరూ భాగస్వాములే**
**- నిర్మాణ పనులపై సమీక్షలో సీఎం చంద్రబాబు**



**అమరావతి, ఏప్రిల్ 05 (నేటి మనదేశమ్) :** రాజధాని అమరావతి పనుల్లో జాప్యం చేస్తున్న కాంట్రాక్ట్ సంస్థల తీరుపై ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి నిర్మాణాలు పూర్తి చేసి తీరాల్సిందే అని ఆదేశాలు జారీ చేశారు. రాజధాని నిర్మాణ పనులపై సీఎం చంద్రబాబు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నిర్మాణాలు చేస్తున్న కాంట్రాక్టర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్లు, పలువురు అధికారులపై ఆయన సీరియస్ అయ్యారు. అలాగే రాజధాని అమరావతి నిర్మాణ ప్రాంతాల్లో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదాలపైనా సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. ఈ సందర్భంగా నిర్మాణ సంస్థల తీరును తప్పుపట్టారు. నిర్మాణ సామగ్రికి రక్షణ కల్పించే బాధ్యత కాంట్రాక్ట్ సంస్థలకు లేదా? అంటూ ఆయన ప్రశ్నించారు. కాంట్రాక్ట్ సంస్థల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వంపై విమర్శలు వస్తున్నాయని ఆగ్రహించారు. ఘటన తర్వాత కూడా కాంట్రాక్ట్ సంస్థలు, అధికారులు సరిగా స్పందించలేదని మండిపడ్డారు. రాజధాని నిర్మాణానికి ఇసుక, గ్రావెల్ సరఫరాలో ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆజ్ఞాపించారు. ఇసుక, గ్రావెల్ కొరతతో నిర్మాణ పనుల్లో జాప్యం జరగకూడదని సీఎం చంద్రబాబు చెప్పారు. అయితే, కృష్ణాజిల్లా అటవీ శాఖ అధికారుల వల్లే గ్రావెల్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని ముఖ్యమంత్రి దృష్టికి అధికారులు తీసుకెళ్లారు. అటవీ అధికారులతోనే అసలు సమస్య వస్తోందన్నారు. ఈ సందర్భంగా కృష్ణా జిల్లా అటవీశాఖ అధికారుల తీరుపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధానికి అవసరమైన ఇసుక, గ్రావెల్ గ్రీన్ ఛానెల్ ద్వారా వెళ్లాలని ఆదేశించారు. మెటీరియల్ సరఫరాలో ఎవరి ఒత్తిళ్లకూ లొంగొద్దని హుకుం జారీ చేశారు. ఎవరైనా ఇబ్బంది పెట్టేందుకు తరువాయి 2లో..

## ఉమ్మడి ఏపీకి తిండిలేని సమయంలో సింగరేణి అన్నం పెట్టింది: కవిత



**హైదరాబాద్, ఏప్రిల్ 05 :** హైదరాబాద్‌లో సేవ్ సింగరేణి పేరుతో ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు తెలంగాణ జాగృతి అధ్యక్షు రాలు కల్వకుంట్ల కవిత. తెలంగాణ జాగృతి, హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. బొగ్గు ప్రకృతి ఇచ్చిన వరం అని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తినడానికి తిండిలేని సమయంలో సింగరేణి అన్నం పెట్టిందన్నారు. 'అండర్ గ్రౌండ్‌లో వంగి నడుస్తూ ఆక్సిజన్ సరిగా అందకపోయినా.. ఊపిరి తీసుకున్నపుడు లంగ్స్‌లో బొగ్గుచేరి ఎన్నో అవస్థలు పడుతూ కార్మికులు బొగ్గు తీస్తున్నారు. కార్మికులు సరైన రీతిలో సమయం ప్రకారం డ్యూటీ చేస్తున్నారు. మైనింగ్ అంటే తెలియని వారు అధికారంలో ఉన్నారు. నాడు తెలంగాణ వచ్చాక.. సుమారు 25వేల మందికి ఉద్యోగాలిచ్చారు. 'నియమ నిబంధనలను పక్కనపెట్టి వారికి ఉద్యోగాలెలా ఇచ్చారు, ఎందుకిచ్చారో ఎంక్వయిరీ చేస్తా'నని డిప్యూటీ సీఎం అనడం సరైంది కాదు. అసెంబ్లీలో భట్టి విక్రమార్క సింగరేణి మీద చేసిన వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. సింగరేణి జోలికొస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు' అని భట్టీని ఉద్దేశించి హెచ్చరించారు కవిత. సింగరేణి జోలికి వచ్చినవారు ఇప్పటివరకు ఎవరూ బాగుపడలేదని ఈ సందర్భంగా కవిత తరువాయి 2లో..

## వెనక్కి వెళ్లిపోయిన సాఫ్ట్‌వేర్ సంస్థల్ని మళ్లీ తీసుకొస్తున్నాం కొల్లు రవీంద్ర



**విజయవాడ, ఏప్రిల్ 05 (నేటి మనదేశమ్) :** రాష్ట్రంలో సాంకేతిక అభివృద్ధికి 27 పాలసీలు తీసుకున్నామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. గతంలో వెనక్కి వెళ్లి పోయిన సాఫ్ట్‌వేర్ సంస్థలను మళ్లీ తీసుకొస్తున్నట్లు చెప్పారు. ఏఐ డిజిటల్ టెక్నాలజీ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏఐ సమ్మిట్‌ను మంత్రి కొల్లు రవీంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచాన్ని టెక్నాలజీ నడిపి స్తోందని 25 ఏళ్ల క్రితమే చంద్రబాబు చెప్పారని అన్నారు. " 2014లోనే చంద్రబాబు.. డేటా సెంటర్లు, ఏఐ అంటుంటే మాకు అర్థం కాలేదు. ఇప్పుడు అనేక డేటా సెంటర్లు వస్తున్నాయి.

రాష్ట్రంలో పోర్టుల నిర్మాణం వేగంగా జరుగుతోంది. మత్స్యకారుల జీవితాలు బాగుపడకుండా వైకాపా కుట్రలు చేస్తోంది. వాటిని ఛేదిస్తూ అన్ని ఫిషింగ్ హార్బర్లు పూర్తి చేసి తీరుతాం. పరిశ్రమలు వచ్చి తీరప్రాంత ప్రజలు బాగుపడటం వైకాపాకి నచ్చట్లేదు. పొరుగు రాష్ట్రాల బోట్లను అడ్డుకునేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. వైకాపా కుట్రపూరితంగా తరువాయి 2లో..

## రాజధానికి భూములిచ్చిన రైతులను అవమానిస్తారా?

**- మంత్రి పార్థసారథి**



**అమరావతి, ఏప్రిల్ 05 (నేటి మనదేశమ్) :** రాజధానిపై ఏం మాట్లాడుతున్నారో వైకాపా అధినేత జగన్‌కు కనీసం అర్థమవుతుందా? అని మంత్రి కొలుసు పార్థసారథి ప్రశ్నించారు. సీఎం చంద్రబాబుపై ప్రజలకు అపార నమ్మకం ఉందన్నారు. ఆ నమ్మకంతోనే రైతులు రాజధానికి స్వచ్ఛందంగా భూమిలిచ్చారని పేర్కొన్నారు. "రాజధానికి భూములిచ్చిన రైతులను తరువాయి 2లో..

## మాజీ ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

**- జయంతి వేడుకల్లో జేసీ విద్యాధరి, ఎమ్మెల్యేలు రమేశ్ బాబు, విష్ణుకుమార్ రాజు**
**- పాల్గొన్న ఎస్సీ కమిషన్ సభ్యుడు రావాడ సీతారాం, వీఎంఆర్డీఏ కమిషనర తేజ్ భరత్**



**విశాఖపట్నం, ఏప్రిల్ 05 (నేటి మనదేశమ్) :** భారత మాజీ ఉప ప్రధాన మంత్రి బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఆదివారం జిల్లాలో ఘనంగా జరిగాయి. కమ్యూనిటీ హాళ్లు, పాఠశాలలు, వసతి గృహాల్లో వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఆయన జీవిత విశేషాలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బీచ్ రోడ్డులోని ఆయన విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే విష్ణుకుమార్, వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్ భరత్, ఎస్సీ కమిషన్ సభ్యుడు రావాడ సీతారాం, తదితరులు పాల్గొని పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన అతిథులు బాబూ జగ్జీవన్ రామ్ సేవలను కొనియాడారు. ఆయన దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి అమోఘమని, సామాజిక సమానత్వం కోసం చేపట్టిన చర్యలు దేశానికి దిశానిర్దేశం చేశాయని ఉద్ఘాటించారు. సుదీర్ఘకాలం పార్లమెంటేరియన్‌గా, వివిధ కీలక తరువాయి 2లో..

## ఐదేళ్లు ప్రశాంతంగా జీవించాలంటే బీజేపీని ఐక్యంగా అడ్డుకోండి.. మమత పిలుపు



**కోల్‌కతా, ఏప్రిల్ 05 :** పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ రాజకీయ ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ చీఫ్ మమతాబెనర్జీ బీజేపీపై మరోసారి నిప్పులు చెరిగారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీని కలిసికట్టుగా అడ్డుకోవాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. బీజేపీకి మతాలంటే గౌరవం లేదని, అంశాంతిని సృష్టించడం, మాల్దాలో స్థానికులను టార్గెట్ చేయడం, రాజకీయ ప్రయోజనాల కోసం కేంద్రం ఏజెన్సీలను దుర్వినియోగపరచడం చేస్తోందని ఆరోపిం చారు. పశ్చిమబెంగాల్‌లోని మానిక్‌చక్‌లో శనివారంనాడు నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో మమతా బెనర్జీ మాట్లాడారు. 'రాబోయే ఐదేళ్లు మీరు ప్రశాంతంగా జీవించాలనుకుంటే బీజేపీని కలసికట్టుగా అడ్డుకోండి. దేశాన్ని బీజేపీ నాశనం చేసింది. వారికి ఏమతమన్నా గౌరవం లేదు. వాళ్లు చెప్పే మతాన్నే అందరిపై రుద్దుతారు. కాళీ మాతకు నైవేద్యంగా చేపలు, మాసం కూడా సమర్పిస్తుంటాం. మరి బీజేపీ ఏమతం గురించి బోధ చేయాలనుకుంటోంది. ముందు వాళ్లు బెంగాలీ సంస్కృతి గురించి అవగాహన చేసుకోవాలి' అని మమతాబెనర్జీ అన్నారు. రెచ్చిపోవద్దు తరువాయి 2లో..

మొదటిపేజీ తరువాయి...

# దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదు

పరిస్థితి దయనీయంగా ఉందని విమర్శించారు. కనీస మౌలిక సదుపాయాలు లేకుండా జీవన ప్రమాణాలు ఏ స్థాయిలో ఉంటాయనేది ఎవరైనా ఊహించవచ్చని అన్నారు. ఎన్డీయే విధానాలతో ప్రతి ఒక్క వర్గానికి, ముఖ్యంగా మహిళలు ఎంతో లబ్ది పొందుతున్నారని ప్రధాని అన్నారు. వలస కార్మికులకు ఉద్యోగాలు కల్పన కేరళలో అతిపెద్ద సమస్యగా ఉందని, బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని సమస్యలను పరిష్కరిస్తామని, ఇది మోదీ ఇచ్చే హామీ అని ప్రధాని భరోసా ఇచ్చారు. ఈశాన్య రాష్ట్రాలు, గోవా తరహాలోనే కేరళను అభివృద్ధి చేస్తామని అన్నారు. శబరి రైల్వే ప్రాజెక్టు నిలిచిపోవడానికి ఎల్‌డీఎఫ్ కారణమని విమర్శించారు. బీజేపీ డబుల్ ఇంజన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని అడ్డంకులూ తొలగిపోతాయని భరోసా ఇచ్చారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే ఈశాన్య రాష్ట్రాల్లో మాదిరిగా అభివృద్ధి ప్రాజెక్టులు చేపడతామన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతల తీరుపై మండిపడ్డ ఆయన.. పశ్చిమాసియా అంశంపై భయాన్ని సృష్టించే వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. కేరళలో శబరిమల రైల్వే ప్రాజెక్టు కొత్త అవకాశాలను తీసుకురాగలదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇది శబరిమలకు ప్రత్యక్ష అనుసంధానాన్ని మెరుగుపరుస్తుందని.. స్థానిక వ్యాపారాలకు కొత్త ఊపునిస్తుందని చెప్పారు. యువతకు కొత్త ఉపాధి మార్గాలను తెరుస్తుందని వివరించారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును అసంపూర్తిగా వదిలేసిందని విమర్శించారు. భాజపా డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అధికారం లోకి వస్తే ఇలాంటి అడ్డంకులన్నీ తొలగిపోతాయన్నారు. కాగా, కేరళ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 9న ఒకే విడతలో జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# అమరావతి నిర్మాణంలో జాప్యం సహించను

ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి అంశాన్నీ వక్రీకరించేలా కొందరు రాజకీయాలు చేస్తున్నారని.. ఇలాంటి పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉండాలి కదా? అంటూ సున్నితంగా హెచ్చరించారు. రగరాని ఘటనలు జరిగితే వెంటనే అలర్ట్ చేయాల్సిన బాధ్యత లేదా? అంటూ కాంట్రాక్ట్ సంస్థలను చంద్రబాబు ప్రశ్నించారు. ప్రభుత్వంపై బురద జల్లేందుకు కొందరు సిద్ధంగా ఉన్నారన్నారు. నిర్మాణ సంస్థలు సమర్థులైన ప్రాజెక్ట్ మేనేజర్లను నియమించుకోవాలన్నారు. అలా చేయకుంటే ఆ ప్రభావం ప్రభుత్వంపై పడుతుందన్నారు సీఎం. ఇలాంటి నిర్లక్ష్యపు ధోరణిని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించమని సీఎం చంద్రబాబు వారికి తేల్చి చెప్పారు. ప్రస్తుతం రాజధాని నిర్మాణ స్థలంలో సుమారు 20 వేల మంది కార్మికులు, నిపుణులు పని చేస్తున్నారు. ప్రతి నిర్మాణ సంస్థ ఎంత మేరకు పనులు పూర్తి చేసింది, టార్గెట్లను ఎంతవరకు సాధించింది అనే విషయాలపై పనుల వారీగా ముఖ్యమంత్రి సమీక్ష చేశారు. కార్మికుల సంఖ్య, యంత్రాల వినియోగం వంటి అంశాలపై కూడా సమగ్ర చర్చ చేపట్టారు. వారం, నెలవారీ టా÷-గ్గ÷ట్‌లు నిర్దేశించుకుని పనులు పూర్తి చేయాలని అధికారులు, సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి సూచించారు. వర్షాకాలం ముందు పూర్తి చేయాల్సిన పనులపై అధికారులు తమ లక్ష్యాలను సీఎంకు వివరించారు. రాజధాని నిర్మాణాన్ని కేవలం కాంట్రాక్ట్ వర్క్‌గా చూడొద్దని.. ఇప్పుడు పనులు చేపట్టే వారంతా చరిత్రలో భాగస్వాములవుతున్నట్టే అని ఈ సందర్భంగాసీఎం చంద్రబాబు తెలిపారు. 'నిర్మాణ సంస్థలుగా మీరు ఎన్నో ప్రాజెక్టులు చేసి ఉంటారు... కానీ రాజధాని నగరాన్ని నిర్మించే అవకాశం అందరికీ దక్కదు. రాజధానిని అద్భుతంగా, వినూత్నంగా నిర్మించేందుకు అపార అవకాశాలున్నాయి. అమరావతిని ఫ్యూచర్ సిటీగా నిర్మించాలనే ప్రభుత్వ ఆలోచనను క్షేత్రస్థాయిలో అమలు చేసి చూపించాల్సింది మీరే. నాణ్యతతో నిర్మాణాలు ఉండాలి... కాస్ట్ ఎఫెక్టివ్ చర్యలు తీసుకోవాలి. గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ వంటి వాటిని వినియోగించుకోవాలి. రాజధాని ప్రతిష్ఠను పెంచేలా ఎవరికైనా ఆలోచనలు వస్తే వాటిని ప్రభుత్వంతో పంచుకోవచ్చు. ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి నిర్మాణం పూర్తి చేసి తీరాల్సిందే. ఈ విషయంలో ఏ మాత్రం రాజీ ఉండదు. మ్యాన్ పవర్ పెంచుకోవాల్సిన అవసరం ఉంది. ప్రతి నిర్మాణం సకాలంలో పూర్తి చేయాలి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఈ సమీక్షకు మంత్రి నారాయణ, సీఆర్డీఏ, ఏడీసీ ఉన్నతాధికారులు, రాజధాని నిర్మాణ పనులు చేపట్టిన వివిధ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు.

ప్రస్తుతం రాజధాని ప్రాంతంలో వివిధ దశల్లో రూ.57,821 కోట్ల విలువైన పనులు కొనసాగుతున్నాయి. హౌసింగ్, రోడ్లు, ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఎల్‌పీఎస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో పాటు అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయం వంటి ఐకానిక్ భవనాల నిర్మాణం వేగంగా జరుగుతోంది. వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిన, రద్దు చేసిన పనుల సంబంధిత వివాదాలు, సమస్యలను పరిష్కరించి సీఆర్డీఏ మళ్లీ పనులను చేపట్టింది. నాటికి నేటికి నిర్మాణ వ్యయం పెరగడం వంటి సవాళ్లను అధిగమించి టెండర్లు పూర్తి చేసి పనులను అప్పగించింది సీఆర్డీఏ.

# ఉమ్మడి ఏపీకి తిండిలేని సమయంలో

## సింగరేణి అన్నం పెట్టింది: కవిత

వ్యాఖ్యానించారు. 'మీ చేతకాని తనంతో వేల కోట్ల రూపాయలు నష్టం చేశారు. కార్మికులతో మీకేం సంబంధముందని కాంట్రాక్టులకు దోచిపెడుతున్నారు. రూ.47 వేల కోట్లు ప్రభుత్వం సింగరేణికి ఇవ్వాలి. కొత్త ఫ్యాక్టరీ రూ.2250 కోట్ల ప్రాజెక్టు. ఈ బిజినెస్‌లో ఎందుకు చిన్న కంపెనీతో పార్ట్‌నర్‌షిప్ చేస్తున్నారు' అని ప్రశ్నించారు. మెడికల్ బోర్డును పాత పద్ధతిలోనే పెట్టాలని డిమాండ్ చేశారు కవిత. పెండింగ్‌లో ఉన్న విజిలెన్స్ కేసును క్లియర్ చేయడం సహా కార్మికులకు సొంత ఇళ్లను అమలు చేయాలన్నారు. సింగరేణి కార్మికులకు పన్ను ఉండకూడదని, మెడికల్ టెస్ట్ కంప్లీట్ అయిన 300 మందికి వెంటనే పోస్టింగులివ్వాలని కోరారు. క్లర్క్ పోస్టులు, పెండింగ్ బకాయిలు, కార్మికులకు సెంట్రల్ హెల్త్ స్కీమ్ వంటివి వెంటనే అమలు చేయాలని చెప్పారు. సింగరేణి కార్మికుల కోసం జాగృతి మరోసారి సమ్మెకు మద్దతు తెలుపుతుందని ఆమె భరోసానిచ్చారు.

# వెనక్కి వెళ్లిపోయిన సాఫ్ట్‌వేర్ సంస్థల్ని మళ్లీ తీసుకొస్తున్నాం

## కొల్లు రవీంద్ర

మత్స్యకారులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తోంది. పెట్టుబడులను అడ్డుకుంటూ వారి మధ్య చిచ్చుపెట్టేలా ప్రయత్నిస్తోంది. రాష్ట్ర మత్స్యకారులకు ఎలాంటి సాయం చేసేందుకైనా ప్రభుత్వం సిద్ధంగా ఉంది" అని కొల్లు రవీంద్ర అన్నారు.

# ట్రంప్ నియంత్రణలో మోదీ, ఆయన నియంత్రణలో పినరయి...

## రాహుల్ విసుర్లు

కేరళలోని ప్రభుత్వాన్ని ఒక చీకటి శక్తి ప్రభావితం చేస్తోందని, అది రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ ప్రజలపై దాడి చేస్తోందని పరోక్షంగా బీజేపీ-ఆర్‌ఎస్‌ఎస్‌పై రాహుల్ విమర్శలు గుప్పించారు. ప్రధానమంత్రి మోదీ ఏ రాష్ట్రానికి వెళ్లిగా మతం, ఆలయాలు గురించి మాట్లాడతారని, కేరళ అంశాల విషయానికి వచ్చేసరికి మాత్రం పెదవి విప్పరని శబరిమల బంగారం కేసును ప్రస్తావిస్తూ అన్నారు. ఎల్‌డీఎఫ్‌కు హెల్ప్ చేయాలని ఆయన అను కోవడమే అందుకు కారణమని వివరించారు. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌తో పోరాడుతున్నందున తనపై చాలా కేసులు పెట్టారని, ఇంటరాగేట్ చేశారని, అయినా కూడా తాను వెనుదీయ లేదని చెప్పారు. మోదీ ప్రతిరోజూ తనపై విమర్శల దాడి చేస్తారని, కానీ కేరళ సీఎం గురించి కానీ, ఆయన కుటుంబం గురించి కానీ ఒక్క మాట మాట్లాడరని అన్నారు. జాతీయ అంశాలపై మోదీని ఎల్డీఎఫ్ ఎప్పుడూ సవాలు చేయకపోవడమే ఇందుకు కారణమని అన్నారు. ఏప్రిల్ 9న కేరళ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# టీటీడీ చైర్మన్ బి.ఆర్ నాయుడుని వెంటనే పదవినుండి తొలగించాలి

## మాజీ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ డిమాండ్




**విశాఖపట్నం, ఏప్రిల్ 05 (నేటి మన దేశమ్) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్య మంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు విశాఖ దక్షిణ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీసమన్వయకర్త మాజీ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ సూచనలు మేరకు 35వ వార్డులో తిరుమల పవిత్రతను కాపాడే దిశగా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగాహాజరైన మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి

దక్షిణ నియోజకవర్గం 35వవార్డు శ్రీ దుర్గాలమ్మ ఆలయం వద్ద వార్డు అధ్యక్షులు అలుపనకనకారెడ్డి ఆధ్వర్యంలో తిరుమలలో పవిత్రతను కాపాడే దిశగా టీటీడీ చైర్మన్ బి.ఆర్ నాయుడుని వెంటనే పదవినుండి తొలగించాలని డిమాండ్ చేస్తు ఇటువంటి వ్యక్తులు వలన భక్తులు మనోభావాలు ఇబ్బంది పడతారని వాసుపల్లి గణేష్ కుమార్ కొనియాడారు ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రిస్టియన్ సెల్ మైనార్టీ అధ్యక్షులు బొల్లవరపు జాన్ వెస్లీ గారు. విశాఖ సిటీ ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్స్ వింగ్ సెక్రెటరీ కర్రీరాము. 35వ వార్డు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ గొరుసు నాగిరెడ్డి.వార్డు పార్టీ జనరల్ సెక్రెటరీలు బ్లడ్ బ్లాక్ లక్ష్మణ్. నాయన శ్రీనివాస్ రెడ్డి. ఈశ్వరరావు.పిల్లికనకమహాలక్ష్మి. విశాఖసిటీ అంగన్వాడి అనుబంధవిభాగ జనరల్ సెక్రెటరీ రమ్య .వార్డుమహిళా ప్రెసిడెంట్. పోలవరపు రమణమ్మ,వార్డుయూత్ ప్రెసిడెంట్ పిల్లి నగేష్. వార్డు వైయస్సార్ టి యు సి ప్రెసి డెంట్ చంద్రశేఖర్. వార్డు సంస్కృత విభాగ ప్రెసిడెంట్ కాకర కొండమ్మ వార్డు బూత్ కమిటీల వింగ్ ప్రెసిడెంట్ పిల్లి వినోద్ కుమార్. 92వ బూత్ ప్రెసిడెంట్ దేవర రత్నం. వార్డు వాలంటరీ విభాగ ప్రెసిడెంట్ పులి హేమలత. సత్యవతి. తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్లు ప్రశాంతంగా జీవించాలంటే

## బీజేపీని ఐక్యంగా అడ్డుకోండి.. మమత పిలుపు

**తరువాయి... :** బీజేపీ రెచ్చగొట్టే చర్యలకు పాల్పడినా రెచ్చిపోవద్దని మమత సూచించారు. 'వాళ్లు ఇబ్బందులు సృష్టించాలనుకుంటున్నారు. ప్రతి ఏరియా నుంచి 30 నుంచి 40 మందిని అరెస్టు చేస్తారు. మాల్దాలో ఇదే జరిగింది. అమాయక ప్రజలను అరెస్టు చేస్తున్నారు. మోటా భాయ్ చేతుల్లో ఎన్ఐఏ, సీబీఐ, ఈడీ, బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్ ఉన్నాయి. మోటా భాయ్ మనలను దొంగలని పిలుస్తుంటారు. సరిహద్దుల నుంచి వస్తున్న డబ్బు ఎక్కడికి పోతోంది? బెంగాలీ మాట్లాడే వారిని మీరు (బీజేపీ) చొరబాటు దారులను పిలుస్తున్నారు. నిజానికి మీరే పెద్ద చొరబాటుదారులు. ఎన్నికలప్పుడే ఇక్కడికి వచ్చి బలవంతంగా ఓట్లు రాబట్టుకునే చర్యలకు పాల్పడుతుంటారు' అని మమత విమర్శించారు.

బీజేపీ-కాంగ్రెస్ మధ్య రహస్య అవగాహన

ఏఐటీసీ మినహా ఏ ఒక్క పార్టీకి మద్దతు ఇవ్వవదని ప్రజలను మమతా బెనర్జీ కోరారు. రాష్ట్రంలో బీజేపీ-కాంగ్రెస్ మధ్య 'రహస్య అవగాహన' ఉందన్నారు. ఇది ఎన్ఆర్‌సీ అమలు, డిటెన్షన్ క్యాంపులకు దారితీస్తుందని హెచ్చరించారు. పౌరులను అలాంటి క్యాంపులకు పంపే ఎలాంటి చర్యలనైనా తమ ప్రభుత్వం అనుమతించేది లేదని స్పష్టం చేశారు. నిన్నకాక మొన్నే బెంగాల్‌కు చెందిన వలస కార్మికుడిని రాజస్థాన్‌లో దారుణంగా చంపారని, వలస కార్మికులను వెనక్కి వచ్చి ఓటు వేయకుండా అడ్డుకుంటున్నారని, వారికి రైలు టిక్కెట్లు అమ్మడం లేదని, వారి బస్సులను యూపీలో ఆపేస్తున్నారని ఆరోపించారు. వలస కార్మికులంతా తిరిగి వచ్చి వారి హక్కులను ఎవరూ ఊడలాక్కోకుండా చూసుకోవాలని అన్నారు.

'టీఎంసీ అభ్యర్థులను ఈడీ పిలిపించి బీజేపీకి తగినంత సీట్లు రాకపోతే, గెలిచిన ఎమ్మెల్యేలు బీజేపీకి మద్దతివ్వాలని చెబుతోంది. అయితే ఈ పాచిక ఎప్పటికీ పారదు' అని మమత స్పష్టం చేశారు. పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ రెండు విడతల్లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.




**గాజువాక, ఏప్రిల్ 05 (నేటి మనదేశమ్) :**
గాజువాక శాసన సభ్యులు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పల్లా శ్రీనివాసరావు గారు ఈరోజు గాజువాక టీడీపీ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మహానేత బాబు జగజ్జీవన్ రావు గారి 118వ జయంతి కార్యక్రమంలో పాల్గొని ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు.సామాజిక న్యాయం, సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన బాబు జగజ్జీవన్ రావు గారి ఆదర్శాలు ప్రతి ఒక్కరికీ ప్రేరణగా నిలుస్తాయని ఈ సందర్భంగా తెలిపారు.రాజ్యాంగ ఫలాలు పూర్తిగా పొందడానికి బడుగు బలహీన వర్గాలలో రాజకీయ చైతన్యం రావాలని పేర్కొన్నారు.

# రాజధానికి భూములిచ్చిన రైతులను అవమానిస్తారా?

## - మంత్రి పార్థసారథి

**తరువాయి...** :అవమానిస్తారా..?. రాబోయే రోజుల్లో వైకాపాకు ప్రజలు పుట్టగతులు లేకుండా చేస్తారు. రాష్ట్ర బడ్జెట్ మొత్తాన్ని అమరావతికి ఖర్చు పెడుతున్నారని దుష్ప్రచారం చేస్తున్నారు" అని మంత్రి మండిపడ్డారు.

# మాజీ ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం



**తరువాయి... :** శాఖల్లో సేవలందిస్తూ దేశ అభివృద్ధికి విశేషంగా తోడ్పడ్డారని గుర్తుచేశారు. ఆయన జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని, ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలని ఈ సందర్భంగా జేసీ విద్యాధరి సూచించారు. నేటి యువత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై అవగాహన పెంపొందించుకొని, తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుని ఉన్నత స్థానాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కె. రామారావు, జీవీఎంసీ ఏడీసీ సత్యవేణి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సత్యపద్మ, వివిధ సంఘాల ప్రతినిధులు మల్లేశ్వరరావుతో పాటు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# 8 రకాల తలనొప్పులు - వాటిని జయించే మార్గాలు

**విశాఖపట్నం, ఏప్రిల్ 05 (నేటి మన దేశమ్) :**ఈ ఉరుకుల పరుగుల జీవితంలో, స్క్రీన్ల వాడకం పెరగడం వల్ల తలనొప్పి అనేది ఒక సాధారణ సమస్యగా మారింది. అయితే అన్ని తలనొప్పులు ఒకేలా ఉండవు. మీ నొప్పికి కారణాన్ని గుర్తించి, సరైన పరిష్కారం వైపు అడుగు వేయండి.

1. టెన్షన్ తలనొప్పి

ఇది అత్యంత సాధారణ తలనొప్పి, ఒత్తిడి వల్ల వస్తుంది

లక్షణాలు: తల చుట్టూ పట్టీ బిగించినట్లు ఉండటం, మెడ-భుజాల కండరాలు పట్టేయడం.

పరిష్కారం: ఒత్తిడి తగ్గించుకోవడం, సరైన భంగిమలో కూర్చోవడం. అవసరమైతే బ్లూ-లైట్ ఫిల్టర్ కళ్లద్దాలు వాడటం.2. మైగ్రేన్ లక్షణాలు: తలకు ఒకవైపు కొట్టుకుంటున్నట్లు నొప్పి, వాంతులు, వెలుతురు/శబ్దం పట్ల అసహనం.

పరిష్కారం: సరైన నిద్ర, తగినంత నీరు త్రాగడం. ట్రిగ్గర్స్ (నొప్పిని ప్రేరేపించే అంశాలు) గుర్తించి వాటికి దూరంగా ఉండటం.

3. క్లస్టర్ తలనొప్పి

లి లక్షణాలు: కంటి వెనుక విపరీతమైన మంట లేదా నొప్పి. ఇది ఒక పద్ధతిలో (చక్రంలా) పదే పదే వస్తుంది.

లి పరిష్కారం: ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండటం. నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అవసరం.

4. హార్మోన్ల తలనొప్పి

లక్షణాలు: మహిళల్లో హార్మోన్ల మార్పుల వల్ల (ముఖ్యంగా పీరియడ్స్ సమయంలో) వచ్చే నొప్పి.పరిష్కారం: తక్కువ వ్యవధిలో కొద్దికొద్దిగా ఆహారం తీసుకోవడం, మెగ్నీషియం అధికంగా ఉండే ఆహారం మరియు సరైన విశ్రాంతి.

5. సైనస్ తలనొప్పి లక్షణాలు: కళ్ల కింద, నుదుటి భాగంలో ఒత్తిడి మరియు నొప్పి. ముందుకు వంగినప్పుడు నొప్పి పెరగడం. పరిష్కారం: ఆవిరి పట్టడం, హ్యూమిడిఫైయర్ వాడటం మరియు అలర్జీలకు చికిత్స పొందడం.6. ఐస్-పిక్ తలనొప్పి లక్షణాలు: తలలో ఎవరో సూదితో గుచ్చినట్లు అకస్మాత్తుగా సెకన్ల పాటు వచ్చే తీవ్రమైన నొప్పి.

పరిష్కారం: ఇవి సాధారణంగా వాటంతట అవే తగ్గుతాయి, కానీ పదే పదే వస్తుంటే వైద్యులను సంప్రదించాలి.7. దీర్ఘకాలిక తలనొప్పి లక్షణాలు: తలకు ఒకవైపు మాత్రమే నిరంతరంగా ఉండే నొప్పి.

పరిష్కారం: వైద్యుల సలహాతో ఇండోమెథాసిన్ వంటి మందులు వాడటం మరియు ఆరోగ్యకరమైన ఆహారం. 8. ఉరుములాంటి తలనొప్పి

లక్షణాలు: ఒక్క నిమిషంలోనే భరించలేనంత తీవ్రస్థాయికి చేరే నొప్పి.

జాగ్రత్త: ఇది మెదడులో రక్తస్రావం వంటి తీవ్ర సమస్యలకు సంకేతం కావచ్చు. వెంటనే ఎమర్జెన్సీ వైద్య సహాయం తీసుకోవాలి.

ఇవి కాక ఇప్పుడు ఓ కొత్త రకం తలనొప్పి "సామాజిక తలనొప్పి" ప్రపంచ వ్యాప్తంగా ప్రజలందరికీ వ్యాపిస్తోంది,

దేశాల మధ్య జరుగుతున్న యుద్ధాల వలన. మరీ ముఖ్యంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు ఈ మధ్య అమరావతి జం మావిగన్ వలన. లక్షణాలు: ప్రజలందరికీ సామూహికంగా తలంతా నొప్పి.

పరిష్కారం: ఉందో లేదో తెలీదు. ప్రజలే తమంతట తాముగా తగ్గించుకోవాలి.

ముఖ్య గమనిక: తలనొప్పితో పాటు చూపు మసకబారడం, మాట తడబడటం, లేదా జ్వరం ఉంటే ఆలస్యం చేయకుండా వైద్యుడిని సంప్రదించండి.

డాక్టర్ వెలగపూడి ఉమామహేశ్వరరావు, మాజీ రిజిస్ట్రార్, ఆంధ్ర విశ్వవిద్యాలయం, లయన్స్ జిల్లా గవర్నర్ (2000-2001), మేనేజింగ్ ట్రస్టీ, లయన్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, విశాఖపట్నం.

## 28 జిల్లాలతో కొత్తగా ఎపి మ్యాప్ విడుదల

### అమరావతి ప్రాంతానికి ప్రత్యేకంగా గుర్తింపు

**అమరావతి,ఏప్రిల్ 05 :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా రాష్ట్ర నూతన మ్యాప్‌ను విపత్తు నిర్వహణ శాఖ విడుదల చేసింది. మొత్తం 28 జిల్లాలతో కూడిన ఈ అధికారిక మ్యాప్‌ను ఈ నెల 2వ తేదీన ప్రచురించారు. ఇందులో అత్యంత కీలకమైన అంశం ఏంటంటే.. రాజధాని అమరావతి ప్రస్తావన, కొత్తగా ఏర్పడిన జిల్లాల సరిహద్దులను స్పష్టంగా పొందుపరిచారు. ఈ నూతన మ్యాప్‌లో రాజధాని అమరావతిని ప్రత్యేకంగా హైలెట్ చేశారు. గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు జిల్లాల సరిహద్దుల మధ్యలో అమరావతిని 'రాష్ట్ర రాజధాని' గా చూపుతూ మ్యాప్‌ను రూపొందించారు. అయితే అమరావతికి ప్రత్యేక బౌండరీలను కేటాయించకుండానే, ఆ ప్రాంతాన్ని రాజధానిగా గుర్తించడం గమనార్హం. ఈ నూతన మ్యాప్‌లో రాజధాని అమరావతిని ప్రత్యేకంగా హైలెట్ చేశారు. గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు జిల్లాల సరిహద్దుల మధ్యలో అమరావతిని.. రాష్ట్ర రాజధానిగా చూపుతూ మ్యాప్‌ను రూపొందించారు. ప్రజలకు పరిపాలనను మరింత చేరువ చేసేందుకు.. గతంలో ఉన్న 26 జిల్లాలకు అదనంగా.. ఇటీవల మార్కాపురం, పోలవరం అనే రెండు కొత్త జిల్లాలను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ రెండు జిల్లాల సరిహద్దులను కూడా తాజా మ్యాప్‌లో తెలియజేశారు.

# నేటి మనదేశమ్ సంపాదకీయం

## గ్రామాల అభివృద్ధికి దృష్టి సారించాలి !

రైజింగ్ తెలంగాణ, ట్రీ మిలియన్ ఎకానమీ...ఇవన్నీ వినడానికి బాగానే ఉన్నా..ఆచరణలో పట్టుదల ముఖ్యం. ఎపిలో స్వర్ణగ్రామం, స్వర్ వార్డులు అంటూ కొత్త పేర్లతో ఊదరగొడుతున్నారు. గ్రామాలు లేకుండా అభివృద్ధి సాధ్యం కాదు. ఎంతసేపు పల్లెలను విస్మరించి, పట్టణాలకే పెద్దపీట వేయడం సరికాదు. గ్రామాల అవసరాలను గుర్తించడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. నిరంతరంగా ప్రభుత్వంపై ఆధారపడే దుస్థితి నుంచి తప్పించాలి. ఫ్యూచర్ సిటీ, దేశ పురోభివృద్ధి, ఆర్థికంగా బలోపేతంలో పదిశాతం భాగస్వామ్యం అవుతామంటున్న సిఎం రేవంత్ రెడ్డి, గ్రామాలను విస్మరిస్తే అనుకున్న ఫలితాలను సాధించలేరు. గ్రామాలను బలోపేతం చేస్తే పట్టణాలపై ఒత్తిడి తగ్గగలదు. గ్రామాల్లో విద్య,వైద్యం, పారిశుధ్యం, పచ్చదనం వంటివన్నీ ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. గత రెండేళ్లుగా గ్రామాలు కునారిల్లాయి. కనీస వసతులు లేవు. గ్రామాల్లో అత్యధిక శాతం అధికార కాంగ్రెస్ ఆధిపత్యంలోనే ఉన్నాయి. రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి విషయంలో అంతా కలసి రావాలి. గ్రామాలను బలోపేతం చేస్తేనే, గ్రామాల ఆర్థిక వ్యవస్థలు బలపడితేనే రాష్ట్రం, తద్వారా దేశం అభివృద్ధి చెందగలదు. అందువల్ల ఇప్పటి నుంచే గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రచించాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసే విధంగా ఆలోచన చేయాలి. గ్రామాల్లో ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ పరిష్కరించలేనివేమీ కాదు. అందువల్ల వెంటనే ఇందుకు కార్యాచరణ చేయాలి. సాగునీరు, తాగునీరు, విద్యుత్ సరఫరా, పారిశుద్యం వట్టి సమస్యలపై ఇరు రాష్ట్రాల సిఎంలు శ్రమించాలి. ఉచిత పథకాలు పెరిగినా కొద్దీ గ్రామాల్లో కూలీల కొరత ఏర్పడుతోంది. పనిచేసే కూలీలు దొరక్క రైతులు నానా అగచాట్లు పడుతున్నారు. అన్నీ ప్రభుత్వం చేస్తుందనే ధోరణి నుంచి ప్రజలు బయపటడేలా చేయాలి. నా గ్రామాన్ని నేనే కాపాడుకోవాలన్న నినాదంతో ముందుకు సాగాలి. సర్పంచ్‌లను అందుకు భాగస్వాములను చేయాలి. అనవసర పథకాలకు వేలకోట్లు తగలేసే బదులు గ్రామాలను అభివృద్ధి చేసే కార్యాచరణకు నిధులు వెచ్చించాలి. ప్రభుత్వంపై ఆశతో ప్రజలు ఉన్నారని గుర్తించాలి. ఏదో చేస్తారన్న నమ్మకం ఉంది. ఇందిరమ్మ ఇళ్లు కావచ్చు, ఇతర అభివృద్ధికావచ్చు గ్రమాలను దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగాలి. ప్రపంచ చిత్రపటంలో తెలంగాణను ముందువరసలో నిలబెడతామంటున్న ముఖ్య మంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు గ్రామాలను విస్మరిస్తే ముందుకు సాగలేరు. ప్రధానంగా తాగునీటి సమస్య, వైద్యరంగాలను, విద్యారంగాన్ని బలోపేతం చేయాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసేలా కార్యచరణ ఉంటే నిరుద్యోగిత కూడా తగ్గుతుంది. వ్యయసాయాధిరత చిన్న పరిశ్రమలకు ఊతం ఇచ్చే చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రపంచంలో తెలంగాణకు ముఖ్యంగా రాజధాని హైదరాబాద్‌కు అత్యధిక ప్రాధాన్యతను కలిగి ఉన్నది. చారిత్రకంగా, భౌగోళికంగా,ఆర్థికంగా దేశ అభివృద్ధిలో తెలంగాణ అత్యంత కీలక పాత్రను పోషిస్తున్నది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ అబివృద్ధి ఆధునిక, హైటెక్ రాజధానిగా అభివృద్ధి చెందింది. దేశంలో ప్రధాన మెట్రో సిటీలుగా ప్రసిద్ధి చెందిన ఢిల్లీ, చెన్నై, ముంబయ్, కలకత్తాల కంటే అనువైన వాతావరణ పరిస్థితులు హైదరాబాద్‌లో ఉన్నాయి. హైదరాబాద్ చుట్టూ తెలంగాన అభివృద్ధి చెందడానికి అనువైన వాతావరణం ఉంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తే రాజధానులపై ఒత్తిడి తగ్గుతంది. ప్రధానంగా వ్యవసాయాధారిత పరిశ్రమలతో యువతను గ్రామాలకు మళ్లించాలి. దాంతో ఆర్థికంగా ఎదుగుదలతో పాటు గ్రామాలు పురోగమిస్తాయి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ఉజ్వల తెలంగాణ నిర్మాణానికి పూనుకుంటే అది దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది. 2047 నాటి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిర్మించటం విజన్ డాక్యుమెంట్ లక్ష్యం కనుక, మనం వ్యవసాయరంగంలో అగ్రభాగాన ఉన్నాం కనుక వ్యవసాయోత్పత్తులు, అనుబంధ రంగాలను బలోపేతం చేసుకుంటూ పోతే, ఆర్థికంగా ఎదగ డానికి దోహదపడగలదు. దీనికోసం ప్రధానంగా సేవలు, పారిశ్రామిక రంగంపై దృష్టి కేంద్రీకరించాలి. మద్దతుగా వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించాలి. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని అభివృద్ధికి దోహదపడేలా చేయాలి. అప్పుడే తెలంగాన కల సాకారం కాగలదు. గతంలో లాగా చెట్టుపేరు చెప్పి కాయలు అమ్ముకునే దుస్థితి రాకుండా చూసుకోవాలి. వ్యవసాయ పంటల కొనుగోళ్లను సజావుగా సాగేలా చూడాలి. పంటల విధానంలో మార్పులు రావాలి. ఇవన్నీ జరిగితేనే అనుకున్న అభివృద్ధి స్వాద్యం కాగలదు.

## తిరుమల పవిత్రత రోజురోజుకీ దెబ్బతింటోందని,

# టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడిని తక్షణమే తొలగించాలి

### వైస్సార్ సీపీ విజయవాడ తూర్పు నియోజకవర్గం ఇంఛార్జి, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్





**విజయవాడ, ఏప్రిల్ 05 (నేటి మనదేశమ్) :** తిరుమల పవిత్రత రోజురోజుకీ దెబ్బతింటోందని, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడిని తక్షణమే తొలగించాలని వైస్సార్ సీపీ విజయవాడ తూర్పు నియోజకవర్గం ఇంచార్జి, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ డిమాండ్ చేసారు.పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తిరుమల పవిత్రతను కాపాడే దిశగా బిఆర్ నాయుడు ను వెంటనే ఛైర్మన్ పదవి నుండి తొలగించాలని వేడుకుంటూ నియోజకవర్గ పరిధి పటమట లంక వేంకటేశ్వరస్వామి దేవాలయంలో దేవినేని అవినాష్ అధ్యర్యంలో ప్రత్యేక పూజలు చేసారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి సోనే పల్లి మంగమ్మ, వివిధ హోదాల నాయకులతో పాటు వైస్సార్ సీపీ రాష్ట్ర నాగవంశం విభాగం అధ్యక్షుడు బొడ్డు అప్పల నాయుడు పాల్గొన్నారు.

## ఇగ్నో 39వ స్నాతకోత్సవం

**- ఏప్రిల్ 7 వ తేదీన ఇగ్నో 39వ స్నాతకోత్సవం**

**- న్యూఢిల్లీ ప్రధాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గౌరవ భారత ఉపరాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్**

**- విశాఖపట్నం ప్రాంతీయ స్నాతకోత్సవంలో గౌరవ అతిథిగా ఆచార్య టి. శ్రీనివాసన్, కులపతి, ఆంధ్ర ప్రదేశ్ కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం, విజయనగరం.**

**విశాఖపట్నం, ఏప్రిల్ 05 (నేటి మనదేశమ్) :** ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయం (ఇగ్నో) 39వ స్నాతకోత్సవం మంగళవారం ఏప్రిల్ 7వ తారీఖున జరుగనుంది. ఇగ్నో కులపతి ఆచార్య ఉమాకంజిలాల్ అధ్యక్షతన న్యూఢిల్లీలో జరిగే ప్రధాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, భారత ఉపరాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్ విచ్చేసి స్నాతకోపన్యాసం చేసి విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేస్తారు. గౌరవ అతిధిగా ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ తరణ్జిత్ సింగ్ సంధు పాల్గొంటారు. విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రంలో జరిగే ప్రాంతీయ స్నాతకోత్సవానికి విశిష్ట అతిథిగా ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయ కులపతి ఆచార్య టి. శ్రీనివాసన్ పాల్గొని విద్యార్థులకు డిగ్రీ మరియు డిప్లొమో లను ప్రధానం చేసి విద్యార్ధులను ఉద్దేశించి ప్రసంగిస్తారు.

ఇగ్నో సీనియర్ ప్రాంతీయ సంచాలకులు డా. గోనిపాటి ధర్మా రావు అధ్యక్షత వహించే ఈ కార్యక్రమంలో...

విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రం పరిధిలో ఉత్తీర్ణులైన విద్యార్ధులకు డిగ్రీలు ప్రదానం చేస్తారు. విశాఖపట్నం ప్రాంతీయ స్నాతకోత్సవం స్థానిక పాత జైలు రోడ్డులోని విశాఖ మహిళా డిగ్రీ మరియు పిజి కళాశాలలో ఉన్న సమావేశ మందిరంలో ఉదయం 11గంటల నుండి జరగనుంది. మరిన్ని వివరాలకు విద్యార్థులు ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని సంపదించవచ్చు.

**డా. గోనిపాటి ధర్మారావు**
**సీనియర్ ప్రాంతీయ సంచాలకులు**

## దబ్బిరాజుపేటలో ఘనంగా

# బంగారం తల్లి, ముత్యాలపల్లి పండగ మహోత్సవం



**వేపాడ, ఏప్రిల్ 05 (నేటి మనదేశమ్) :** దబ్బిరాజుపేట గ్రామంలో బంగారం తల్లి, ముత్యాలపల్లి పండగ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. పండగలో భాగంగా నిర్వహించిన ఎడ్లు పరుగు పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మొత్తం 20 బండ్లు ఈ పోటీల్లో పాల్గొని ప్రేక్షకులను అలరించాయి. ఈ పోటీల్లో విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. మొదటి బహు మతిగా రూ.20,000, రెండవ బహుమతిగా రూ.15,000, మూడవ బహుమతిగా రూ.12,000, నాలుగో బహుమతిగా రూ. 10,000, ఐదవ బహుమతిగా రూ. 8,000, ఆరవ బహుమతిగా రూ. 6,000, ఏడవ బహుమతిగా రూ.4,000, ఎనిమిదవ బహుమతిగా రూ 2,000లను ప్రదానం చేశారు.అనంతరం సాయంత్రం జనసేన యువ నాయకుల సౌజన్యంతో "డాన్స్ బేబీ డాన్స్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుని, యువతలో ఉత్సాహాన్ని నింపింది.ఈ మహోత్సవంలో గ్రామస్తులు, పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



## బీచ్ రోడ్‌లో

# చిరు వ్యాపారులు ఇష్టానుసారంగా షాపులు





**భీమునిపట్నం ఏప్రిల్ 5 నేటి మనదేశమ్ :** భీమిలి బీచ్ లైట్ హౌస్ దగ్గర నుంచి జీసస్ పార్క్ వరకు చిరు వ్యాపారులు ఇష్టానుసారంగా షాపులు పెట్టడం ఒక్కొక్కరికి నాలుగు షాపులు ఉండటం షాపులు ఓపెన్ చేయకుండా పబ్లిక్ టాయిలెట్స్ అడ్డంగా పెట్టడం వలన అక్కడ ఇది వరలో కార్లు పార్కింగ్ చేసేవారు ఉన్న స్థలంలో అడ్డుగా షాపులు పెట్టడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు ఈ విషయంపై అధికారులు చెప్పినా స్పందన కరువైంది రోడ్డుకు ముందు వచ్చి చిరు వ్యాపారాలు చేయడం వలన ట్రాఫిక్ సమస్య కూడా ఎదురవుతున్నాది అలాగే ఓపెన్ జిమ్ కి వెళ్లడానికి కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కొత్తగా నిర్మించిన సుజల సేఫ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ఇంకా ఓపెన్ కాక పోవడంతో ప్రజలు త్రాగునీరుకి ఇబ్బంది పడుతున్నారు. దీనిపై అధికారులు పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలకు కోరుతున్నారు.



## 27వ వార్డ్‌లో ఘనంగా బాబు జగజీవన్ రామ్

# 119వ జయంతి వేడుకలు



**విశాఖపట్నం ఏప్రిల్ 5 నేటి మనదేశమ్ :** 27వ వార్డ్ దొండపర్తి హరిజన వీధి దగ్గర శ్రీ విఘ్నేశ్వర సేవా సంఘశీ అధ్యక్షులు గంట్యాడ వెంకటరమణ మరియు గంట్యాడ అప్పారావు ఆధ్వర్యంలో బాబు జగజీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధులుగా రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ వై ఎస్ ఆర్ సి పి అధ్యక్షులు బొల్లవరపు జాన్ వెసలెయ్ గారు 27వ వార్డ్ (వైఎస్సార్‌సీపీ )అధ్యక్షులు నీలాపు సర్వేశ్వర రెడ్డి పాల్గొని బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి పిల్లలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంకు శ్రీ విఘ్నేశ్వర సేవా సంఘం సభ్యులు టేకేటి లలిత్ కుమార్, టేకేటి గోవింద్,పంచిరెడ్డి కనకరాజు మన్మధ రావు, గంట్యాడ రామ్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

## అర్జీల సమాచారం కోసం

# టోల్ ఫ్రీ నెంబర్ 11 00 కు

## కాల్ చేసి తెలుసుకోవాలి

### జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



**అనకాపల్లి (కలెక్టరేట్) ఏప్రిల్ 5 నేటి మనదేశమ్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్), రెవెన్యూ క్లినిక్ ల కార్యక్రమాలను నేడు ఏప్రిల్ 6 వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంతో పాటు జిల్లా లోని అన్ని మండల, డివిజన్ స్థాయి కార్యాలయాలలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. పి.జి.ఆర్.ఎస్ లో సమర్పించిన అర్జీల సమాచారం కోసం 11 00 టోల్ ఫ్రీ నెంబర్ కు నేరుగా కాల్ చేసి తెలుసుకోవాలని అర్జీదారులకు కలెక్టర్ సూచించారు. పి జి ఆర్ ఎస్, రెవిన్యూ క్లినిక్ లకు హాజరు కాని అర్జీదారులు *Meekosam. ap.gov.in (మీ కోసం.డాట్ .ఏపీ .డాట్ జివోవి.డాట్. ఇన్) వెబ్సైట్ ద్వారా అర్జీలు నమోదు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

# భీమిలి జామియా మస్జిద్ నూతన కమిటీ నియామకం



**భీమునిపట్నం ఏప్రిల్ 05 నేటి మనదేశమ్ :** స్థానిక మసీదు వద్ద ఆదివారం జరిగిన సర్వ సభ్య సమావేశం లో సభ్యులందరూ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. కమిటీ సభ్యులు గా ప్రెసిడెంట్ గా షేక్ సుబానీ వైస్ ప్రెసిడెంట్ గా ఖాజా మొహిద్దిన్ సెక్రటరీ గా అస్లామ్ ఖాన్ (షైను)జాయింట్ సెక్రటరీ గా మదీనా భాష ట్రేజరర్ గా రెహ్మాత్ షా మర్కియార్ (బబ్లు) ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభ్యులు గా రెహ్మాన్ బేగ్ ఎం.డి.నౌషాద్ షేక్ గౌస్ సయ్యద్ కాజిమ్ అలీ షేక్ రియాజ్ రజాక్ ఖాన్ నియమితులు అయ్యారు.. సభ్యులు అందరూ మసీద్ అభివృద్ధి కోసం కృషి చేస్తామని జమాత్ అందరిని కలుపుకుంటూ పోతామని తీర్మానం చేశారు.

# శరీరం బరువును తగ్గించుకోండిలా..!

**చాలా మంది వయసుకు మించిన బరువు ఉంటారు. అది ఆరోగ్యానికి హానికరం. అందుకే శరీర బరువు ను తగ్గించుకోవాలి. డైటింగ్ చేయకుండా, తిండి మానేయకుండా శరీరం బరువు తగ్గాలంటే ఎలా ంటి చిట్కాలు పాటించాలో ఇప్పుడు తెలుసుకుందాం.**


ఆహారంలో ఉప్పు, చక్కెరను వీలైనంత తక్కువగా వాడేలా చూసుకోవాలి. ఎక్కువ ఉప్పు తీసుకుంటే శరీరంలో నీరు నిలుపుకునే సమస్య ఏర్పడి శరీరంలో వాపు సమస్య వస్తుంది. ధాన్యాల కన్నా చక్కెరలు మన శరీరంలో కొవ్వును 5 రెట్లు వేగంగా పెంచుతుందని పరిశోధనలు చెప్తున్నాయి. అందుకని ఉప్పు, చక్కెరలు తగ్గించడం ద్వారా శరీరం బరువును తగ్గించుకోవచ్చు.

ఎంత ఎక్కువగా నీరు తాగితే అంత ఆరోగ్యంగా ఉంటాం. చాలా మంది పంచదార కలపిన జ్యూసులు, సోడా, ఎనర్జీ డ్రింక్స్ తాగుతుంటారు. దాంతో శరీరంలో అదనంగా మరింత కొవ్వు ఏర్పడుతుంది. అలా కాకుండా నీళ్ళను ఎక్కువగా తాగడం అలవాటు చేసుకోవాలి. నీళ్లు తాగడం వల్ల సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. రక్తంలోని సోడియం నిల్వలు పల్చబడ తాయి. నీళ్లు ఒకేసారి ఎక్కువగా తాగకు ండా కొంచెం కొంచం తాగుతూ ఉండాలి.

సరైన ఆహారాన్ని సరైన సమయానికి తీసుకోవడం చాలా ముఖ్యం. నిత్యం ఒకే సమయానికి తినడం అలవాటు చేసుకోవాలి. ప్లేట్‌లో సమతుల్య ఆహారం ఉండేలా చూడాలి. నిత్యం పండ్లు తినడం మంచిది. కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉండే ఆహారాలను తినడం వల్ల ఆకలి వేయకుండా శరీరం బరువు తగ్గించుకోవచ్చు.

నిద్ర కూడా శరీరం బరువును నియంత్రించడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. నిద్ర లేకపోవడం ఊబకాయానికి దారితీస్తుంది. నిద్ర లేకపోవడం వల్ల శరీరంలో బరువును నియంత్రించే లెప్టిన్ అనే హార్మోన్ స్థాయి తగ్గుతుంది. ఊబకాయం వేగంగా పెరుగుతుంది. అందుకని ప్రతిరోజూ 6 నుంచి 7 గంటల నిద్ర ఉండేలా చూసుకోవాలి.

శరీరం బరువు తగ్గించుకోవాలంటే రన్నింగ్, జాగింగ్, స్కిప్పింగ్ వంటి వ్యాయామాలు చేయాలి. అవి శరీరం బరువు తగ్గించడంలో కీలకంగా పనిచేస్తాయి. ఇంటి పనులను చేయడం ద్వారా చాలా క్యాలరీలు కరిగించుకోవచ్చు.



# రవి అస్తమించని రాజ్యాలు

**సమయానికి చ ూ వి ం చు కో వా లి. లేదంటే మరింత ప్రమాదక రంగా మారుతాయి. ఏది ఏమైనా షుగర్‌ని నెగ్లెట్ చేయద్దు. ఎప్పటి కప్పుడు షుగర్ టెస్ట్ చేయించు కోవడం.. డాక్టర్ చెప్పిన డైట్ ని ఫాలో అవ్వడం, తినకూడని ఆహార పదా ర్థాలకు దూరంగా ఉండటం వీలైనంత వరకూ ఆరోగ్యానికి మేలు కలిగే విధంగా ఫిజికల్ ఫిట్నెస్ మొదలైన వాటిపై దృష్టి పెట్టడం వలన షుగర్ సమస్య వలన కలిగే ఇబ్బందులకు దూరంగా ఉండచ్చు లేదు అంటే షుగర్ వల్ల ఎన్నో ఇబ్బందులు పడాల్సి వస్తుందని తెలుసుకోండి.**

ఉదయం లేవగానే సూర్యోదయాన్ని చూడడం, అలాగే సాయంత్రం వేళల్లో కాఫీ తాగుతూ సూర్యాస్తమయాన్ని చూడటం చాలా బాగుంటుంది. ఎవరికైనా ఈ రెండూ ఆహ్లాదకరంగా అన్పిస్తయి. ఇక ప్రపంచంలో ఎన్నో వింతలు జరుగుతూ ఉంటాయి. అలాగే సూర్యుడు అస్తమించని ఈ ప్రదేశాలు కూడా ఈ భూమి మీద ఉన్నాయి. ప్రపంచంలో సూర్యాస్తమయం కానీ ఆరు ప్రదేశాల గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం.

**నార్వే:** నార్వే ఆర్కిటిక్ లో ఉంటుంది. ఈ దేశాన్ని ల్యాండ్ ఆఫ్ మిడ్ నైట్ సన్ అని కూడా అంటారు. ఇక్కడ మే నుంచి జూలై మధ్యలో దాదాపు 70 రోజులు సూర్యుడు అస్తమించడు. నార్వేలోని స్వాల్ బార్డ్ లో ఏప్రిల్ 10 నుంచి ఆగస్టు 23 వరకు సూర్యుడు నిరంతరం ప్రకాశిస్తూనే ఉంటాడు.

**కెనడాం** కెనడాలో ఉన్న చిన్న నగరం నునావుట్. కెనడాలో ని వాయువ్య భాగంలో ఉన్న ఈ ప్రదేశంలో దాదా పు రెండు నెలల పాటు సూర్యుడు అస్తమించడు. శీతాకాలంలో మాత్రం ఏకంగా 30 రోజులు అక్కడ రాత్రి మాత్రమే ఉంటుంది.

**ఐలాండ్:** ఐరోపాలో ఉన్న అతిపెద్ద ద్వీపం ఐలాండ్. గ్రేట్ బ్రిటన్ తర్వాత ఐరోపాలో ఉన్న అతిపెద్ద ద్వీపంగా ఐలాండ్‌ను పేర్కొంటారు. ఇక్కడ జూన్ నెలలో మొదలు సూర్యాస్తమయం అనే మాటే ఉండదు. అర్ద రాత్రి కూడా సూర్యుడు కనిపిస్తాడు.



**అలస్కా:** అలాస్కా లోని బారో లో మే చివరి నుండి జూలై చివరి వరకు సూర్యుడు అస్తమించడు. కానీ నవంబర్ లో మాత్రం ఇక్కడ 30 రోజులు చీకటి గానే ఉంటుంది. దీనిని పోలార్ నైట్ అని కూడా పిలుస్తారు.

**ఫిన్లాండ్:** వేలాది సరస్సులు ద్వీపాల తో ఉన్న ఈ దేశం చాలా అందంగా ఉంటుంది. కానీ ఇక్కడ వేసవి కాలంలో 70రోజులపాటు సూర్యుడు అస్తమించడు. పైగా అందమైన హిమనీ నదాలు, మంచుపై స్కీయింగ్ ప్రధాన ఆకర్షణలు.

# బెల్లంతో బోలెడన్ని ప్రయోజనాలు..

ఎన్నో పోషకాలు కలిగిన బెల్లం ఆరోగ్యానికి ఎంతో మంచిది.బెల్లం నేరుగా తిన్నా, లేదా దానితో తయా రైన ఆహార పదార్థాలను తీసుకున్నా శరీరానికి కావాల్సిన మోతాదులో ఐరన్, పోషకాలు లభిసా _యి. పూర్వకాలంలో ప్రజలు విరివిగా స్వీట్లు తినే వారు. ఎక్కువగా బెల్లం లేదా ఖండ్ లాంటివి తీసు కునేవారు. ఆ సమయంలో అందరూ కష్టపడి పని చేసేవారికి కాబట్టి ఎక్కువగా అనారోగ్య సమస్యల బారిన పడేవారు కాదు. శారీరకంగా ఎక్కువ శ్రమ పడేవారు కాబట్టి.. అదనపు క్యాలరీలు కరిగిపోయేవి. అయితే ఇప్పుడు బెల్లం స్థానంలో అందరూ చక్కెరను వినియోగిస్తున్నారు. నిజానికి బెల్లం ఎంతో ప్రయోజనకరం. పరిమితంగా తీసుకుంటే ఎన్నో అనారోగ్య సమస్యలను దూరం చేస్తుంది.

బెల్లం వల్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకోండి..

**1. రక్తహీనతను నివారిస్తుంది**

ఐరన్ లోపాన్ని అధిగమించాలంటే బెల్లం తినాలి. అంతేకాకుండా రక్తహీనతను నివారించేందుకు బెల్లం ఎంతగానో ఉపయొగపడుతుంది. బెల్లం శరీరంలోని హిమోగ్లోబిన్ స్థాయిని పెంచి.. రక్తహీనత వంటి సమస్యలను నివారిస్తుంది.

**2. బరువు తగ్గడంలో సహాయపడుతుంది**

చక్కెరతో పోలిస్తే బెల్లంలో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి, కాబట్టి బరువు తగ్గాలని చూస్తున్నవారికి ఇది గొప్ప ఔషధం. అలాగే బెల్లం వల్ల ఉబ్బరం వంటి సమస్య నుంచి కూడా ఉపశమనం పొందొచ్చు. రోజూ బెల్లం తినడం వల్ల బరువును అదుపులో ఉంచుకోవచ్చు.

**3. జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది**

భోజనం చేసిన అనంతరం కొద్దిగా బెల్లం తింటే, ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. బెల్లం విటమిన్, ఖనిజ ఎలక్ట్రోలైట్ సమతుల్యతను కాపాడటమే కాకుండా, జీవక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఫైబర్, ప్రోటీన్, ఇతర ముఖ్యమైన పోషకాలు అధికంగా ఉన్న బెల్లం రోజూ తింటే.. మీ జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. వాంతులు, గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలు కూడా దూరమవుతాయి.

**4. రక్తాన్ని శుద్ధి చేస్తుంది**

బెల్లం తినడం వల్ల రక్తం శుద్ధి కావడమే కాకుండా శరీరంలోని విషపూరితమైన పదార్థాలను తొలగిస్తుంది. రోజూ క్రమం తప్పకుండా బెల్లం తింటే జలుబు, శారీరక



బలహీనత వంటి సమస్యలు కూడా తొలగిపోతాయి.

**5. ఎముకలను గట్టి పరుస్తుంది**

కాల్షియం, భాస్వరం బెల్లంలో పుష్కలంగా ఉంటాయి. ఈ రెండు పోషకాలు ఎముకలను గట్టి పరుస్తాయి. బెల్లంతో పాటు అల్లం కూడా ప్రతీరోజూ సేవిస్తే, కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం పొందొచ్చు.

# ముఖారవిందం పెరగాలంటే...



మొటిమల వల్ల ఏర్పడిన మచ్చలు పోగొట్టుకోవ డానికి, ముఖారవిందం పెంచుకోవడానికి రక రకాల ప్రయత్నాలు చేస్తుంటారు. అయితే ఇంట్లోనే సులభంగా తయారుచేసుకునే ఫేస్‌ప్యాక్‌లతో ముఖారవిందాన్ని పెంచుకోవచ్చు. ఇందుకోసం ఏం చేయాలంటే...

మొటిమలు గిల్లడం వల్ల ఏర్పడిన మచ్చలు పోవాల ంటే ముల్తానీ మట్టి ఫేస్‌ప్యాక్ వాడాలి. ముల్తానీ మట్టిలో మెగ్నీషియం క్లోరైడ్ ఉంటుంది. ఇది మొటిమల వల్ల ఏర్పడిన మచ్చలను తొలగిస్తుంది.

ఈ ప్యాక్ ఎలా తయారుచేసుకోవాలంటే...

ఒక బౌల్‌లో రెండు టీస్పూన్ల ముల్తానీ మట్టి తీసు కుని అందులో అరటీస్పూన్ పసుపు, అర టీస్పూన్ గంధం, నిమ్మరసం వేసి పేస్టులా తయారుచేసుకో వాలి. ఈ ప్యాక్‌ను ముఖానికి పట్టించి బాగా ఆరేంత వరకు ఉంచాలి. తరువాత చల్లటి నీటితో కడిగేయాలి. వారంలో రెండు రోజులు ఇలా చేస్తే మంచి ఫలితం ఉంటుంది.

ముఖారవిందం పెరగడానికి, కాంతిమంతం కావడానికి కుంకుమపువ్వుతో తయారు చేసే ఫేస్‌ప్యాక్‌ని ఉపయోగిం చాలి. కుంకుమపువ్వులో ఐర న్, పొటాషియం,క్యాల్షియం, సెలీనియం, జింక్, కాపర్, విటమిన్-ఎ, ఫోలిక్‌యాసిడ్, నియాసిన్ ఉంటాయి. ఈ ప్యాక్‌తో ముఖారవిందం పెరుగుతుంది. డార్క్ సర్కిల్స్ దూరమవుతాయి. ఈప్యాక్ ఎలా చేసుకోవాలంటే...

ఒక బౌల్‌లో రెండు టీస్పూన్ల నీళ్లు తీసుకుని అందులో కుంకుమపువ్వు వేసి రాత్రంతా ఉంచాలి. ఉదయాన ఆనీళ్లు బంగారు వర్ణంలోకి మారతాయి. ఇప్పుడు వాటిలో ఒక టీస్పూన్ పాలు, కొద్దిగా పంచదార, రెండు మూడు చుక్కల కొబ్బరి నూనె వేసి కలపాలి. ఈ ప్యాక్‌ని ముఖానికి లేయర్‌లా పట్టించాలి. దాదాపు పావుగంట పాటు వదిలేయాలి. బాగా ఆరిన తరువాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. వారంలో రెండు, మూడు సార్లు ఈ ఫేస్‌ప్యాక్ ఉపయోగిస్తే ఫలితం ఉంటు ంది. ముఖారవిందం పెరుగుతుంది.

# మోచేతులు, మోకాళ్ల దగ్గర నల్లగా ఉందా..!



డ్రై స్కిన్, ఆయిల్ స్కిన్, మిక్సడ్ కాంబినేషన్ ఇలా అనేక స్కిన్ రకాలు ఉంటాయి.మన స్కిన్ ఏ రకానికి చెందినదైనా ఒకొకరిది ఒకో రకమైన స్కిన్ కలర్. స్కిన్ అంత ఒకే రంగులో ఉన్న కాని మోచేతులు,మోకాళ్ళు కొంచెం మిగితా స్కిన్ కన్నా డార్క్ ఉంటుంది.

కొందరికి మోచేతులు, మోకాళ్ళ దగ్గర చర్మం చాలా నల్లగా ఉంటుంది. దీనికి అనేక కారణా లున్నాయి. శరీరం అంత ఒకలాగా, మోకాళ్లు, మోచేతులు ఇంకోలాగా ఉండడం ఎక్కడో అసంత్రుపితిగా అనిపిస్తుంది. ఆ ప్రదేశంలో ఉన్న నల్లధనాన్ని తొలగించడానికి కొన్ని ఇంటి చిట్కాలు చాలా అద్భుతంగా పని చేస్తాయి. ఒకసారి ఈ చిట్కాను ట్రై చేయండి ఫలితాలు మీరే చూస్తారు.

చిట్కా:కొద్దిగా శనగపిండి తీసుకోండి. ఆ సెనగపిండిలో చిటికెడు బేకింగ్ సోడా, 4-5 రోజ్ వాటర్ చుక్కలు వేసి ఒక పేస్ట్ లాగా కలుపుకోవాలి. ఇప్పు డు మోకాళ్ళు, మోచేతుల ని శుభ్రంగా కడుగుకొని ఈ పేస్ట్ ను అప్లై చేసు కోవాలి. ఆ ప్యాక్ ఎండిపోయిన తర్వాత గోరువెచ్చని నీళ్లతో క్లీన్ చేసుకోవాలి. కొద్దిగా అలోవెరా గుజ్జుని మోకాళ్ళు, మోచేతుల పై పెట్టుకొని ఆరనివ్వాలి. ఆరిపోయిన తర్వాత చల్లటి నీళ్లతో కడిగేసుకోవాలి. ఇలా వారానికి ఒకటి లేదా రెండు సార్లు క్రమంగా చేస్తుంటే ఫలితాలు మీరే చూస్తారు.

ముఖం కన్నా కూడా మోకాళ్ళు, మోచే తుల దగ్గర చర్మం మందమైన చర్మం ఉండటం కారణంగా, మనం అనుకున్న ఫలితాలు రావాలి అని అంటే కొంచెం ఎక్కువ టైం పడుతుంది.

బేకింగ్ సోడాలో బ్లీచింగ్ లక్షణాలు ఉన్నాయి. నల్లగా ఉన్న మోచేతులు,

మోకాళ్లు పోగొట్టడంలో సహాయపడతాయి.

బేకింగ్ సోడా లో ఉన్న న్యాచురల్ బ్లీచింగ్ ప్రాపర్టీస్, నిమ్మకాయలో ఉన్న స్కిన్ లైటెనింగ్ ఎలిమెంట్స్, అలోవెరాలో ఉన్న అలోయిన్ అండ్ అలోయిసిన్ ఇవన్నీ స్కిన్ లైటెనింగ్ అవ్వడానికి సహాయపడతాయి.



# హై బిపికి ఇలా చెక్ పెట్టండి?

ప్రస్తుతం చాలా మంది హైబీపీ సమస్య తో బాధ పడుతున్నారు. హైబీపీ కారణంగా చాలామంది.. వివిధ రకాల మాత్రలు వాడుతున్నారు. అయినప్పటికీ వారికి... ఆ సమస్య తగ్గడం లేదు. అయితే ఈ హైబీపీ సమస్యను కొన్ని చిట్కాలు పాటిస్తే... చాలా సులభంగా ఈ సమస్యను ఎదుర్కోవచ్చు. ఆ చిట్కాలేంటో ఇప్పుడు చూద్దాం.

సిట్రస్ పండ్లు : సిట్రస్ పండ్లు తినడం కారణంగా మన శరీరంలో హైబీపీ చాలా అదుపులో ఉంటుంది. అలాగే ద్రాక్ష, కమలాలు మరియు నిమ్మ మొదలైన సిట్రస్ పండ్లలో విటమిన్స్, యాంటీ ఆక్సిడెంట్స్ మరియు మినరల్స్ తక్కువగా ఉంటాయి. ఇవి ఈ బ్లడ్ ప్రెషర్ ను తగ్గించడానికి ఎంతో సహాయపడతాయి. అంతేకాదు ఈ పండ్లలో కేలరీలు కూడా చాలా తక్కువ. సోడియం మరియు కొలెస్ట్రాల్ కలిగించే విటమిన్స్ తక్కువ.

**గుమ్మడి గింజలు మరియు చియా సీడ్స్ :** గుమ్మడి గింజలు మరియు చీయా సిడ్స్ తినడం కారణంగా బయట ఆరోగ్యం చాలా బాగుం టుంది. వీటిలో ఎక్కువగా మెగ్నీషియం మరియు పొటాషియం లభిస్తాయి. వీటి కారణంగా మన శరీరం లో బ్లడ్ ప్రెషర్... అదుపులో ఉంటుంది.

బీన్స్ : మనం బీన్స్ తినడం వల్ల ఎన్నో ఉపయోగాలు. బీన్స్ లో మెగ్నీషియం మరియు పొటాషియం విరివిగా లభిస్తాయి. బీన్స్ తినడం వల్ల మన శరీరంలో బీపీ లెవల్స్ కంట్రోల్ అవుతాయి.

బెర్రీస్ : ఈ బెర్రీస్ తినడం వల్ల హృదయ సంబంధిత రోగాలకు చెక్ పెట్టవచ్చు. రాస్ బెర్రీస్ మరియు స్ట్రాబెర్రీస్ ఇలాంటి వాటిలో ఫ్లేవనాయిట్స్ చాలా సమృద్ధిగా దొరుకుతాయి. వీటి వల్ల మనకు ఎలాంటి రోగాలు రావు.

**పాలకూర బ్రోకలీ :** మన నిత్య జీవితంలో ఆకుకూరలు చాలా అవసరం. ఆకు కూరలు తినడం వల్ల మన శరీరానికి మెగ్నీషియం మరియు కాలుష్యం లభిస్తాయి. ఇక హైబీపీ తో బాధపడే వారు ఖచ్చితంగా ఈ ఆకు కూరలు తినాలి. ముఖ్యంగా పాలకూర బ్రోకలీ తింటే... హై బీపీ మీ సమస్యల నుంచి తప్పించుకోవచ్చు.



# భానుప్రియ మతిస్థిమితం కోల్పోయిందా?





ఒకప్పుడు తెలుగు సినిమాల్లో ఒక వెలుగు వెలిగిన కథానాయికల్లో భానుప్రియ ఒకరు. 80వ దశకంలో తెలుగులో ఉన్న అందరు అగ్రకథానాయికులతోనూ ఆమె సినిమాలు చేశారు. 'స్వర్ణకమలం' సహా ఎన్నో చిత్రాల్లో తన అందం, అభినయంతో ఆమె కట్టిపడేశారు. ఐతే తర్వాత ఆమెకు అవకాశాలు తగ్గిపోయాయి. కొన్నేళ్లు క్యారెక్టర్ రోల్స్‌లో కనిపించిన భానుప్రియ.. క్రమంగా సినీ రంగానికి దూరం అయిపోయారు. కొన్నేళ్లుగా భానుప్రియ ఆరోగ్యం బాగా లేదని వార్తలు వస్తున్నాయి. ఇటీవల ఆమె పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారిందని.. డిమెన్షియా కారణంగా మతిస్థిమితం కూడా కోల్పోయిందని.. ఎవరినీ గుర్తించే పరిస్థితిలో కూడా లేదని ప్రచారం జరుగుతోంది. ఈ ప్రచారంపై భానుప్రియ చెల్లెలు, 'మహర్షి' సహా పలు చిత్రాల్లో నటించిన శాంతి ప్రియ స్పందించారు. భానుప్రియ ఆరోగ్యం బాగా లేని మాట వాస్తవమే అని.. కానీ ఆమె జ్ఞాపక శక్తి కోల్పోయి ఎవరినీ గుర్తించలేని స్థితిలో ఉందంటూ జరుగుతున్న ప్రచారం అవాస్తవమని ఆమె స్పష్టం చేసింది. ఇండస్ట్రీ నుంచి ఎవ్వరూ భానుప్రియను పట్టించుకోవడం లేదని.. 80వ దశకం రీ యూనియన్‌కు కూడా తన సోదరిని పిలవట్లేదని శాంతి ప్రియ ఆవేదన వ్యక్తం చేసింది. భానుప్రియ ఫోన్ నంబర్ లేకపోతే తనకు లేదా తమ అన్నయ్యకు ఫోన్ చేసి మాట్లాడొచ్చని.. ఇండస్ట్రీలో అందరికీ ఆయన తెలుసని.. అయినా ఎవ్వరూ భానుప్రియ కోసం సంప్రదించలేదని శాంతి ప్రియ పేర్కొంది. భర్త మరణం తర్వాత భానుప్రియ డిప్రెషన్‌కు గురైందని.. ఆమె కొన్నేళ్లుగా మనోవేదన అనుభవిస్తోందని శాంతిప్రియ చెప్పింది. ఆమెకు కొన్ని సినిమాల్లో అవకాశాలు వచ్చాయని.. కానీ తన పాత్ర గురించి ముందు ఒకటి చెప్పి, తీరా షూట్‌కు వెళ్లాక ఆ పాత్రలను మార్చేయడం వల్ల భానుప్రియ ఎంతో బాధ పడ్డారని.. అందుకే ఆమె సినిమాలకు దూరం అయ్యారని ఆమె చెప్పింది. భానుప్రియ ఇకపై సినిమాల్లో నటించరని.. తాను మాత్రం నటిగా కొనసాగుతానని శాంతి ప్రియ స్పష్టం చేసింది. 'బ్యాడ్ గర్ల్' సినిమాలో తన పాత్రకు భానుప్రియనే డబ్బింగ్ చెప్పిందని.. ఆమె మానసిక స్థితి ఏమీ దెబ్బ తినలేదని.. ఆమె గురించి అసత్యాలు ప్రచారం చేయొద్దని శాంతి ప్రియ కోరింది.

# బ్లాక్ బస్టర్ స్ట్రీక్‌కు బ్రేక్ పడబోతోందా?



అనామకుడైన ఒక కుర్రాడు హీరోగా నటించిన తొలి సినిమాతోనే వంద కోట్ల వసూళ్లు రాబట్టడమే అనూహ్యం. అలాంటిది ఆ హీరో తర్వాతి రెండు చిత్రాలు కూడా అదే స్థాయిలో విజయవంతం కావడం ఇంకా ఆశ్చర్యం. తమిళ కుర్రాడు ప్రదీప్ రంగనాథన్ ఈ ఘనతే సాధించాడు. జయం రవి హీరోగా 'కోమాలి' అనే సినిమాతో దర్శకుడిగా పరిచయం అయిన ప్రదీప్.. ఆ సినిమాతో ఓ మోస్తరు ఫలితాన్ని అందుకున్నాడు. కానీ తర్వాత తనే హీరోగా నటిస్తూ రూపొందించిన 'లవ్ టుడే' సినిమాతో ప్రదీప్ సెన్సేషన్ క్రియేట్ చేశాడు. దీంతో పాటు ప్రదీప్ నటించిన డ్రాగన్, డ్యూడ్ సినిమాలు కూడా వంద కోట్ల క్లబ్బులో అడుగు పెట్టి అతడికి యూత్‌లో మాంచి క్రేజ్ తెచ్చిపెట్టాయి. ఐతే ఈ టాలెంటెడ్ యాక్టర్ నటించిన కొత్త సినిమా 'ఎల్ఐకే' మాత్రం బాగా ఆలస్యం అయింది. అన్ని అడ్డంకులనూ అధిగమించి ఈ నెల 10న ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. తాజాగా ట్రైలర్ కూడా లాంచ్ చేశారు. ఐతే ఇప్పటిదాకా 'ఎల్ఐకే' నుంచి రిలీజ్ చేసిన ప్రోమోలేవీ అంత గొప్పగా అనిపించలేదు. ట్రైలర్ కూడా ఎగ్జైటింగ్‌గా లేదు. ఇంకో 15 ఏళ్ల తర్వాత జరిగే కథతో ఈ సినిమాను తీర్చిదిద్దారు. టెక్నాలజీ గొప్పదా.. మనిషి హృదయం గొప్పదా అనే పాయింట్ మీద ఈ సినిమాను నడిపించారు. ప్రదీప్ తీసిన 'లవ్ టుడే'కు ఇది ఎక్స్‌టెన్షన్‌లాగా అనిపించింది కానీ.. అందులో ఉన్న ఎంటర్టైన్మెంట్ ఇందులో ఉంటుందా అన్నది సందేహంగానే ఉంది. దర్శకుడు విఘ్నేష్ శివన్‌కు ఓవర్ రేటెడ్ డైరెక్టర్ అనే పేరుంది. 'నానుమ్ రౌడీ దా' చిత్రంతో అతను భలేగా ఎంటర్టైన్ చేశాడు. కానీ దాని కంటే ముందు, తర్వాత తీసిన సినిమాలన్నీ తుస్సుమన్నాయి. అతను వన్ ఫిలిం వండర్ అనే ముద్ర పడింది. 'ఎల్ఐకే' ట్రైలర్ మీద కూడా మిక్స్డ్ రెస్పాన్స్ వస్తోంది. ఈ సినిమా సక్సెస్ అయితే ఆశ్చర్యపోవాలనే కామెంట్లు వినిపిస్తున్నాయి. ఆలస్యం వల్ల కూడా సినిమా మీద నెగెటివ్ ముద్ర పడింది. ఈ నేపథ్యంలో ప్రదీప్ బ్లాక్ బస్టర్ స్ట్రీక్ కొనసాగడం సందేహంగానే ఉంది.




## స్పిరిట్ ఊచకోతకు 'అనంత' ఎలివేషన్స్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కలయికలో రాబోతున్న 'స్పిరిట్' సినిమాపై అంచనాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. 'యానిమల్' వంటి భారీ విజయం తర్వాత వంగా చేస్తున్న ప్రాజెక్ట్ కావడంతో, ప్రభాస్ ను ఆయన ఎలా ప్రెజెంట్ చేస్తారనే క్యూరియాసిటీ అందరిలోనూ ఉంది. ఈ సినిమాలో ప్రభాస్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా కనిపిస్తారని ఇప్పటికే క్లారిటీ వచ్చేసింది. ఈ చిత్రానికి సంబంధించి పాటల రచయిత అనంత శ్రీరామ్ ఇచ్చిన లీక్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ?సినిమా అంటే కేవలం యాక్షన్ మాత్రమే కాదు, అందులో బలమైన ఎమోషన్ కూడా ఉండాలని నమ్మే వ్యక్తి సందీప్ వంగా. 'స్పిరిట్' కోసం అనంత శ్రీరామ్ ఇప్పటికే రెండు పాటలను పూర్తి చేశారట. ఈ సినిమా ఆల్బమ్ ఒక క్లాసిక్ లా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అయితే ప్రభాస్ ను క్లాసిక్ యాంగిల్ లో చూడటం కొంచెం కొత్తగా అనిపించినా, కథలోని సందర్భాలు దానికి తగ్గట్టుగా కుదిరాయని ఆయన వెల్లడించారు. క్లాసిక్ సాంగ్స్ తో పాటు సినిమాలో మాస్ ఆడియన్స్ ఆశించే అసలైన ఊచకోత కూడా ఉంటుందని హింట్ ఇచ్చారు. ?సందీప్ వంగా సినిమాల్లో హీరో క్యారెక్టరైజేషన్ చాలా ఇంటెన్స్ గా ఉంటుంది. 'స్పిరిట్' లో ప్రభాస్ బాడీ లాంగ్వేజ్, పోలీస్ ఆఫీసర్ గా ఆయన చేసే యాక్షన్ సీక్వెన్స్ లు ఇప్పటివరకు వచ్చిన పోలీస్ సినిమాలకు భిన్నంగా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. గతంలో ప్రభాస్ చేసిన యాక్షన్ సినిమాల కంటే ఇందులో ఆవేశం కొంచెం ఎక్కువగానే ఉండొచ్చని అనంత శ్రీరామ్ మాటలను బట్టి అర్థమవుతోంది. కేవలం తన మార్క్ యాక్షన్ తోనే కాకుండా, క్లాసిక్ మ్యూజిక్ తో కూడా ప్రేక్షకులను సర్ప్రైజ్ చేయడానికి వంగా పక్కా ప్లాన్ తో ఉన్నారు. ఈ సినిమాకు హర్షవర్ధన్ రామేశ్వర్ మ్యూజిక్ అందిస్తున్నాడు. ?ఇక సినిమా షూటింగ్ ఇప్పటికే ఒక షెడ్యూల్ పూర్తి చేసుకుని, తదుపరి భారీ షెడ్యూల్ కోసం సిద్ధమవుతోంది. ప్రభాస్ కూడా తన లుక్ కోసం ప్రత్యేకంగా కష్టపడుతున్నారు. సందీప్ వంగా సినిమాల్లో విజువల్స్ చాలా నేచురల్ గా, 'రా'గా ఉంటాయి. 'స్పిరిట్' లో కూడా అదే స్టైల్ ను ఫాలో అవుతూ, సినిమాను గ్లోబల్ స్టాండర్డ్స్ లో రూపొందిస్తున్నారు. ?సాధారణంగా పోలీస్ సినిమాలు అంటే కొన్ని రొటీన్ సన్నివేశాలు ఉంటాయి. కానీ వంగా మార్క్ పోలీస్ ఎలా ఉంటాడో ఇప్పటికే ఫ్యాన్స్ ఊహించుకుంటున్నారు. "మీరు కోరుకున్నంత ఊచకోత సినిమాలో ఉంటుంది" అని అనంత శ్రీరామ్ చెప్పడం చూస్తుంటే, ప్రభాస్ లోని అగ్రెసివ్ యాంగిల్ ను వంగా పూర్తిస్థాయిలో వాడుకున్నట్లు కనిపిస్తోంది. యాక్షన్ బ్లాక్స్ లో వైలెన్స్ లెవెల్స్ 'యానిమల్' కంటే ఒక రేంజ్ లో ఉంటాయని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.



# బిజినెస్ న్యూస్



## పొద్దుతిరుగుడు పువ్వు నూనె విక్రయాలు 10% తగ్గొచ్చు



ముంబయి: పశ్చిమాసియా ఉద్రికత్తల పరిణామాల ఫలితంగా మన దేశంలో శుద్ధి చేసిన (రిఫైన్డ్) పొద్దుతిరుగుడు పువ్వు (సన్‌ఫ్లవర్) నూనె విక్రయాల పరిమాణం ఈ ఆర్థిక సంవత్సరం (2026-27)లో 10% తగ్గే అవకాశం ఉందని క్రిసిల్ రేటింగ్స్ అంచనా వేసింది. సరఫరా అంతరాయాలకు తోడు, పెరుగుతున్న ధరల నేపథ్యంలో, చౌకైన ప్రత్యామ్నాయ నూనెల వైపు వినియోగదార్లు మారుతుండటంతో.. గిరాకీ తగ్గి విక్రయాల పరిమాణం తగ్గుతుందని పేర్కొంది. సంస్థ నివేదిక ప్రకారం.. మనదేశంలో వార్షిక వంట నూనె వినియోగం 25-26 మిలియన్ టన్నులు కాగా, శుద్ధి చేసిన పొద్దుతిరుగుడు పువ్వు నూనె వాటా ఇందులో 12-14 శాతంగా ఉంది. మనదేశానికి రష్యా, ఉక్రెయిన్, అర్జెంటైనా నుంచి ఈ నూనె ఎక్కువగా దిగుమతి అవుతోంది. పశ్చిమాసియా ఉద్రిక్తతలకు ముందు, ఈ ముడినూనె 12 నెలల సగటు దిగుమతి ధర టన్నుకు 1,275 డాలర్లు కాగా ప్రస్తుతం 1,420-1,440 డాలర్లకు పెరిగింది. డాలర్‌తో పోలిస్తే బలహీనపడుతున్న రూపాయి, అధిక రవాణా ఖర్చులు మన దేశంలో ముడి పొద్దుతిరుగుడు పువ్వు నూనె దిగుమతి వ్యయాన్ని మరింత పెంచుతున్నాయి. దీంతో నూనె ధరలు పెరిగాయి. దీంతో వినియోగదార్లు ప్రత్యామ్నాయాల వైపు చూస్తున్నారు. పొద్దుతిరుగుడు పువ్వు ముడి నూనె ధర పెరగడం వల్ల, శుద్ధి చేసిన పొద్దుతిరుగుడు పువ్వు నూనె చిల్లర ధరలు కూడా పెరిగాయి. 2026 జనవరిలో లీటరు రూ.150 ఉండగా, ప్రస్తుతం ఈ నూనె లీటరుకు రూ.170-175గా ఉంది. ప్రస్తుతం పొద్దుతిరుగుడు పువ్వు నూనెతో పోలిస్తే బియ్యపు తవుడు, సోయాబీన్ నూనెలు లీటరుకు రూ.10-20 తక్కువకే లభిస్తున్నందున, ఈ ప్రత్యామ్నాయాల వైపు కొందరు మొగ్గు చూపే అవకాశం కనిపిస్తోంది


## రూ.1.5 లక్షల కోట్లకు వీసీ పెట్టుబడులు



దిల్లీ: ప్రైవేట్ క్యాపిటల్ మార్కెట్లలో ప్రపంచవ్యాప్తంగా మందగమనం ఉన్నప్పటికీ, భారత్‌లో వెంచర్ క్యాపిటల్ (వీసీ) పెట్టుబడులు 2025లో 16 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.1.5 లక్షల కోట్ల)కు పెరిగాయి. ఇవి వరుసగా రెండో ఏడాదీ వృద్ధిని నమోదు చేశాయని అంతర్జాతీయ కన్సల్టెన్సీ సంస్థ బైన్ అండ్ కంపెనీ వెల్లడించింది. బైన్ అండ్ కంపెనీ, ఇండియన్ వెంచర్ అండ్ ఆల్టర్నేట్ క్యాపిటల్ అసోసియేషన్ (ఐవీసీఏ) సంయుక్తంగా 'ఇండియా వెంచర్ క్యాపిటల్ రిపోర్ట్ 2026'ను విడుదల చేశాయి. దీని ప్రకారం మొత్తం లావాదేవీలు ఏడాది ప్రాతిపదికన 18% పెరిగాయి. వివిధ దశల్లో జరిగిన మొత్తం లావాదేవీల సంఖ్య 1300 దాటాయి. ప్రపంచవ్యాప్తంగా స్థూల ఆర్థిక సవాళ్లు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, కఠినమైన నగదు లభ్యత పరిస్థితులు ఉన్నప్పటికీ ఈ వృద్ధి నమోదైంది. 50 మిలియన్ డాలర్ల కంటే తక్కువ విలువ కలిగిన లావాదేవీల్లో బలమైన వృద్ధి ఇందుకు దోహదపడింది. పెద్ద లావాదేవీలు కూడా వేగం పుంజుకున్నాయి. 250 మిలియన్ డాలర్ల కంటే ఎక్కువ విలువ కలిగిన లావాదేవీల సంఖ్య నాలుగు నుంచి రెట్టింపై 8కి చేరింది. అనవసర విస్తరణ కంటే.. వ్యాపార నాణ్యత, లాభదాయకతకు ప్రాధాన్యత ఇచ్చే కంపెనీలకే పెట్టుబడిదారులు మొగ్గుచూపారు. కన్జ్యూమర్ టెక్ ఫండింగ్ కొంత తగ్గినా, 2023తో పోలిస్తే ఏడాది ప్రాతిపదికన 25% వృద్ధి దీర్ఘకాలిక స్థిరత్వం కనిపించింది. ఫిన్‌టెక్ రంగం అద్భుత పనితీరుతో పెట్టుబడుల రికవరీలో కీలక పాత్ర పోషించింది. ఫిన్‌టెక్ లావాదేవీల విలువ ఏడాది ప్రాతిపదికన 2.22 రెట్లు పెరిగాయి. విలువలో చెల్లింపుల విభాగం అతిపెద్ద వాటా కలిగి ఉండగా, డిజిటల్ వినియోగం పెరగడం వల్ల 'వెల్త్‌టెక్' విభాగంలో లావాదేవీల విలువ అయిదు రెట్లు అధికమైంది. సాఫ్ట్‌వేర్, సాఫ్ట్‌వేర్ యాజ్ ఏ సర్వీస్‌లలో పెట్టుబడులు 1.5 రెట్లు పెరిగాయి. బ్యాంకింగ్, ఆరోగ్య సంరక్షణ రంగాల్లో కృత్రిమ మేధ (ఏఐ), జనరేటివ్ ఏఐ ఆధారిత బీ2బీ కంపెనీలు మంచి ఆదరణ దక్కించుకున్నాయి. 2023 తర్వాత భారత వీసీ వ్యవస్థ మళ్లీ వృద్ధి పథంలోకి వచ్చిందని, ఈ సారి స్పష్టమైన పరిణతి కనిపిస్తోందని బైన్ అండ్ కంపెనీ అసోసియేట్ పార్టనర్ ఆదిత్య మురళీధర్ తెలిపారు.

# మారియట్ వ్యూహంతో పీవీఆర్ ఐనాక్స్

ఉనికిని విస్తరించడమే లక్ష్యంగా పీవీఆర్ ఐనాక్స్ అడుగులు వేస్తోంది. ఇందుకోసం మారియట్ నమూనా వ్యూహాన్ని అనుసరించేందుకు సన్నాహాలు చేసుకుంటోంది. పెట్టుబడిదార్లు ప్రోపర్టీలకు నిధులు సమకూరిస్తే పీవీఆర్ ఐనాక్స్ కార్యకలాపాలను, సినిమాటిక్ అనుభవాన్ని నిర్వహిస్తుంది. ఇది ప్రపంచ వ్యాప్త హోటల్ చైన్‌ల విస్తరణ వ్యూహాలను పోలి ఉంది. ఈ కంపెనీ గ్వాలియర్, ఆగ్రాలలో ఈ నమూనాను ప్రయోగాత్మక ప్రాజెక్టుగా అమలు చేస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా విస్తరణ వ్యూహాల్లో, యాజమాన్యం లేకుండా విస్తరించడంలో ఆతిథ్య రంగం సాధించినంత నైపుణ్యం కొన్ని పరిశ్రమలకు మాత్రమే ఉంది. దశాబ్దాలుగా మారియట్ ఇంటర్నేషనల్, హయత్ హోటల్స్ కార్పొరేషన్, హిల్టన్ వరల్డ్‌వైడ్ వంటి సంస్థలు హోటళ్లను సొంతం చేసుకోవడం ద్వారా కాకుండా, వాటిని నిర్వహించడం ద్వారా తమ సామ్రాజ్యాలను నిర్మించుకున్నాయి. పెట్టుబడిదార్లు భవన నిర్మాణానికి నిధులు సమకూర్చగా, బ్రాండ్‌తో ఆయా సంస్థలు వినియోగదార్లకు మంచి అనుభవాన్ని అందిస్తున్నాయి. మనదేశంలో అతిపెద్ద మల్టీప్లెక్స్ చైన్ గత ఏడాదిగా ఈ వ్యూహాన్ని నిశ్శబ్దంగా రూపొందిస్తూ వస్తోంది. ఇప్పుడు టైర్-2, టైర్-3 నగరాల్లో వేగవంతమైన, దూకుడు విస్తరణ దశలోకి ప్రవేశిస్తోంది. పీవీఆర్ ఐనాక్స్ దేశంలో ఎగ్జిబిటర్ వ్యాపారంలో దశాబ్దాలుగా అత్యంత కీలకమైన మార్పునకు నాంది పలుకుతోంది. సినిమా అనుభవాన్ని అందించడంపై నియంత్రణను కాపాడుకుంటూనే, మన దేశంలో తక్కువ సేవలు పొందుతున్న మార్కెట్లలో వృద్ధిని సాధించే లక్ష్యంతో, ఫ్రాంచైజ్ ఓన్డ్, కంపెనీ ఆపరేటెడ్ (ఫోకో) నమూనాను అనుసరిస్తోంది. ఇప్పుడు దీన్ని మరింత విస్తరిస్తే పీవీఆర్ ఐనాక్స్ మారియట్ మూమెంట్ మంచి అవకాశాలను అందిస్తుంది. భాగస్వామి ప్రోపర్టీ, ఫిట్-అవుట్‌లపై పెట్టుబడి పెడతారు. పీవీఆర్ ఐనాక్స్ డిజైన్, టెక్నాలజీ, కార్యాచరణ నైపుణ్యాలు అందిస్తుంది. ఫీజు, రెవెన్యూ షేర్ పద్ధతిలో ఆదాయం సమకూర్చుకుంటుంది. ఇందులో సైన్-ఆన్ ఫీజు, డిజైన్ ఫీజు, టెక్నాలజీకి చెల్లింపులు వంటివి ఉంటాయి. ప్రోగ్రామింగ్, ప్రైసింగ్ స్ట్రాటెజీ, కస్టమర్ ఎక్స్‌పీరియన్స్, టెక్నాలజీ స్టాక్ వంటి వాటిపై పీవీఆర్ ఐనాక్స్‌కు నియంత్రణ ఉంటుంది. హోటల్ దిగ్గజాలు నిర్వహిస్తున్న మేనేజ్‌మెంట్ కాంట్రాక్ట్ నమూనాను ఇది పోలి ఉంటుంది. యజమాని క్యాపిటల్ సమకూర్చితే, బ్రాండ్ ప్రోపర్టీని నిర్వహిస్తుంది. ఇక్కడ కూడా ప్రోపర్టీని యజమాని అందిస్తే మిగతా టెక్నాలజీ, డిజైన్, కార్యకలాపాలు పీవీఆర్ ఐనాక్స్ తీసుకుని ఆదాయంలో వాటా తీసుకుంటుంది.



# ఒమాన్‌లో వైభవంగా సీతారాముల కల్యాణం



**అమరావతి, ఏప్రిల్ 05 (నేటి మనదేశమ్) :** భద్రాచలం సీతారామచంద్రస్వామి, ఒంటిమిట్ట కోదండరామ స్వామి దేవస్థానాల తరహాలో ఒమాన్‌లో సీతారాముల కల్యాణం అంగ రంగ వైభవంగా జరిగింది. యుద్ధ ఉద్రిక్తతల పరిస్థితుల్లోనూ శుక్రవారం వెయ్యి కిలో మీటర్ల దూరంలోని సలాల, సోహార్, ఇబ్రి ఎడారి ప్రాంతాల నుంచి వందల సంఖ్యలో భక్తులు ఒమాన్ రాజధాని మస్కట్‌కు తరలి వచ్చి ఇక్కడి శ్రీకృష్ణ మందిర ఆవరణలో జరిగిన కల్యాణోత్సవ ఘట్టాన్ని తన్మయత్వంతో తిలకించారు. స్థానిక ప్రవాసీ, ప్రముఖ వేద పండి తులు విజయకుమార్ ఆధ్వర్యంలో పండితుల మంత్రోచ్ఛరణలు, మంగళ వాయిద్యాల మధ్య కనులపండుగా కార్యక్రమం కొన సాగింది. కల్యా ణోత్సవ ప్రాంగణ మంతా జైశ్రీరామ్ నినాదాలతో మార్మోగిపోయింది. భారత రాయబారి జి.వి.శ్రీని వాస్ ముఖ్య అతిథిగా పాల్గొనడమే కాకుండా స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.

యుద్ధ పరిస్థితుల్లో అనేక ఆంక్షలున్నప్పటికీ ఒమానీ ప్రభుత్వం.. సీతారాముల కల్యాణం నిర్వహణకు అనుమతించినందుకు నిర్వాహకులలో ఒకరైన చందక రాందాస్ కృతజ్ఞతలు తెలిపారు.

# విశ్వసనీయత... ఆ మాట పలకడానికి జగన్ అనర్హుడు
## మంత్రి అచ్చెన్నాయుడు

- ఓడినా జగన్‌రెడ్డిలో సైకో లక్షణాలు పోలేదు: మంత్రి జనార్దన్‌రెడ్డి



**అమరావతి, ఏప్రిల్ 05 (నేటి మనదేశమ్) :** 'పార్లమెంటులో ఎన్నో కీలక అంశాలపై రాని ఏకాభిప్రాయం.. అమరావతికి వచ్చిం ది. కానీ వైసీపీ మాత్రం వ్యతిరేకించింది' అని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం మంత్రులు బీసీ జనార్దన్‌రెడ్డి, అనగాని సత్యప్రసాద్‌తో కలిసి ఆయన మాట్లాడారు. 'తెలుగు జాతి, అమరావతిపై జగన్‌కి ఎందుకంత కక్ష? అమరావతిని రాజధానిగా ప్రకటించినప్పుడు... అమరావతికి వ్యతిరేకం కాదన్నారు. అధికారంలోకి రాగానే 3 రాజ ధానులు అంటూ ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. కూటమి అధికారంలోకి వచ్చాక కేవలం 20 నెలల్లో ఆగిపోయిన రాజధాని పనులన్నింటినీ ప్రారంభించాం. విశ్వసనీయత అనే జగన్‌కు ఆ మాట మాట్లాడే నైతిక హక్కు లేదు. రాజధానిపై తడవకో మాట చెప్పే జగన్‌కు విశ్వసనీయత ఏమిటి?' అంటూ అచ్చెన్న నిగ్గదీశారు. మరో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ,

'అమరావతే రాజధానిగా ప్రపంచమంతా అంగీకరిస్తున్నా జగన్ మాత్రం వ్యతిరేకిస్తున్నారు. 2024లో జగన్‌ని ప్రజలు ఓడగొట్టినా ఆయనలో సైకో లక్షణాలు మాత్రం పోలేదు. రాష్ట్రంపై నిత్యం విషం చిమ్మడమే జగన్, ఆయన పత్రిక పనిగా పెట్టుకున్నాయి.' అని విమర్శించారు.

# సినీ పరిశ్రమ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

- సింగిల్ విండోలో షూటింగ్‌లకు వేగంగా అనుమతులు - త్వరలో నంది అవార్డులు: మంత్రి కందుల దుర్గేశ్



**గుంటూరు, ఏప్రిల్ 05 (నేటి మనదేశమ్) :** రాష్ట్రంలో సినిమా పరిశ్రమ అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు ముందుకొచ్చే వారికి కూటమి ప్రభుత్వం సంపూర్ణ సహ కారం అందిస్తుందని రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేశ్ స్పష్టం చేశారు. శనివారం గుంటూరులో మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం సహజసిద్ధమైన లొకేషన్లకు నిలయమన్నారు. రాష్ట్రంలో షూటింగ్‌లు విజయవంతంగా జరుగుతున్నాయని, సింగిల్ విండో విధానం ద్వారా షూటింగ్ లకు అనుమతులను వేగంగా జారీ చేస్తున్నామని తెలిపారు. తిరుపతి, వైజాగ్, అమరావతి ప్రాంతాల్లో స్టూడియోల నిర్మాణానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందంటూ.. అవసరమైన భూములను కేటాయించేందుకు హామీ ఇచ్చారు. త్వరలోనే నంది అవార్డుల ప్రదానోత్సవం నిర్వహిస్తామని, నంది నాటకోత్సవాల నిర్వ హణకు కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. సినీ పరిశ్రమ తరలివచ్చి, ఇక్కడ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# 17 మండలాల్లో వడగాడ్పులు

- విపత్తుల నిర్వహణ సంస్థ



**అమరావతి, ఏప్రిల్ 05 (నేటి మనదేశమ్) :** రాష్ట్రంలో ఎండలు తీవ్రత కొనసాగుతున్న నేపథ్యంలో ఆదివారం నాడు 17 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 32 మండలాల్లో వడగాడ్పులు వీచే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఆదివారం నాడు శ్రీకాకుళం జిల్లాలోని ఆమదాలవలస, బూర్జ, హిరమండలం, జలుమూరు, లక్ష్మీనర్సుపేట, పాతపట్నం, సారవకోట, సరుబుజ్జిలి, విజయనగరం జిల్లాలోని గుర్ల, సంతకవిటి పార్వతీపురం మన్యం జిల్లాలోని పాలకొండ, సీతంపేట, పోలవరం జిల్లాలోని గంగవరం, కూనవరం, తూర్పుగోదావరి జిల్లాలోని గోకవరంలో తీవ్ర వడగాడ్పులు ప్రభావం చూపే అవకాశం ఉందని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. వడగాలులు ప్రభావం చూపే మండలాల్లో శ్రీకాకుళం జిల్లాలో 2, విజయనగరం జిల్లాలో 8, పార్వతీపురం మన్యం జిల్లాలో 9, పోలవరం జిల్లాలో 3, కాకినాడ జిల్లాలో 2, తూర్పుగోదావరి జిల్లాలో 2, ఏలూరు జిల్లాలో 3, ఎన్‌టిఆర్ జిల్లాలో 3 ఉన్నట్లు తెలిపారు.

# 19 మంది సివిల్ జడ్జీలకు సంస్థాగత శిక్షణ పూర్తి




**మంగళగిరి, ఏప్రిల్ 05 (నేటి మనదేశమ్) :** నాల్గవ బ్యాచ్‌లో 19 మంది సివిల్ జడ్జిలు (జూనియర్ డివిజన్) ఏడాది పాటు ప్రాథమిక కోర్సును పూర్తి చేసుకున్నారు. గుంటూరు జిల్లా మంగళగిరి మండలం కాజ గ్రామంలోని ఏపీ జ్యూడీషియల్ అకాడమీలో శనివారం సంస్థాగత శిక్షణ ముగింపు సమావేశం జరిగింది. ఏపీ జ్యూడీషియల్ అకాడమీ బోర్డ్ ఆఫ్ గవర్నెన్స్ అధ్యక్షుడు జస్టిస్ రవినాథ్ తిల్హారి, ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుబ్బారెడ్డి సత్తి, జ్యుడీషియల్ అకాడమీ బోర్డ్ ఆఫ్ గవర్నెన్స్ సభ్యుడు జస్టిస్ అవధానం హరిహరనాథ శర్మ హాజరై శిక్షణ పూర్తిచేసుకున్న జడ్జీలకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఏడాది శిక్షణలో హైకోర్టు, జిల్లా న్యాయమూర్తులు, ఫోరెన్సిక్, సాంకేతిక, వైద్య నిపుణులు, పోలీసు అధికారులు, హైకోర్టు రిజిస్ట్రార్లు, అకాడమీ లోని ఇన్ హౌస్ ఫ్యాకల్టీతో సెషన్లు నిర్వహించారు. అలాగే ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, ఫారెస్ట్ అకాడమీ, సెంట్రల్ జైలు, ల్యాండ్ సర్వే విభాగంతోపాటు న్యాయపంపిణీ వ్యవస్థతో అనుసంధానించబడిన పలు సంస్థలను సివిల్ జడ్జిలు సందర్శించారు.

సమావేశంలో ఏపీ జ్యూడీషియల్ అకాడమీ డైరెక్టర్ చింతలపూడి పురుషోత్తమ్ కుమార్, అకాడమీ న్యాయాధికారులు పాల్గొన్నారు.

# నెదర్లాండ్స్‌లో శ్రీవారి ఆలయానికి 33.5 ఎకరాలు

- రూ.250 కోట్లతో నిర్మాణానికి ముందుకొచ్చిన వసుదైవ కుటుంబకం
- సహకారం అందించాలని టీటీడీకి విజ్ఞప్తి చేసిన సంస్థ



**తిరుమల, ఏప్రిల్ 05 (నేటి మనదేశమ్) :** నెదర్లాండ్స్‌లో శ్రీవారి ఆలయం నిర్మాణం కానుంది. దాదాపు రూ.250 కోట్లతో నిర్మించే ఈ ఆలయానికి టీటీడీ సహకారమివ్వనుంది. హిందూ ధర్మప్రచారంలో భాగంగా మన దేశంలోని అన్ని రాష్ట్రాలతో పాటు విదేశాల్లోనూ శ్రీవారి ఆలయాలను నిర్మించాలని సీఎం చంద్రబాబు సంకల్పించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నెదర్లాండ్స్‌లో ఎన్‌ఆర్‌ఐలతో కూడిన వసుదైవ కుటుంబకం(ఎస్వీకే) సంస్థ శ్రీవారి ఆలయ నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించాలని ఆ దేశ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ క్రమంలో పభుత్వం 33.5 ఎకరాల భూమిని కేటాయించింది. దాదాపు రూ.250 కోట్లతో ఆలయాన్ని నిర్మించేందుకు సిద్ధమైన ఎస్వీకే సంస్థ ప్రతినిధులు హైదరా బాద్‌లో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడిని కలిశారు. స్థల పరిశీలన, ఆలయ గోపురాలు, ప్రాకారం, మండపాల, శిల్పకళ, వేద పాఠశాల ఏర్పాటు, స్థపతి తదితర అంశాల్లో సహకారం అందించాలని కోరారు. టీటీడీ నుంచి అవసరమైన సహకారం అందిస్తామని చైర్మన్ వారికి హామీ ఇచ్చారు.

# 40 వేల కోట్లతో సీమలో హార్టీకల్చర్ హబ్

- బలమైన ప్రాంతీయ ఆర్థిక అభివృద్ధికి దోహదం
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆందోళనగా ఉన్నా సంక్షేమానికి ఢోకాలేదు: మంత్రి పయ్యావుల కేశవ్




**నంద్యాల, ఏప్రిల్ 05 (నేటి మనదేశమ్) :** రాబోవు రోజుల్లో రాయలసీమలో హార్టీకల్చర్ హబ్ కోసం రూ. 40 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. ఇది భవిష్యత్‌లో ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థలో బలమైన అభివృద్ధికి దారి తీసే ఎకనామిక్ చైన్ రియాక్షన్‌గా మారుతుంది' అని నంద్యాల జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. రాష్ట్ర విభజనతో పాటు వైసీపీ ప్రభుత్వం చేసిన అప్పులతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను పక్కాగా అమలు చేస్తున్నామన్నారు. సూపర్-6 హామీలను అమలు చేయడంతో పాటు అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కానీ ఇవేమీ పట్టనట్టుగా వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని మంత్రి పయ్యావుల విమర్శించారు. శనివారం నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని పీజీఆర్‌ఎస్ భవనంలో 2026-27 బడ్జెట్ అవుట్‌రీచ్ కార్యక్రమం జరిగింది. అనంతరం న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి ఎన్‌ఎండీ ఫరూక్, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, కలెక్టర్ రాజకుమారి, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డితో కలిసి మంత్రి పయ్యావుల మీడియాతో మాట్లాడారు. ఆయన ఏమన్నా రంటే.. "రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ. 3.32 లక్షల కోట్ల భారీ బడ్జెట్‌లో రాష్ట్ర అభివృద్ధి, లక్ష్యాలు, ప్రాధాన్యతలకు అనుగుణంగా కేటాయింపులు చేశాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీవ్ర ఆందోళనకర పరిస్థితుల్లో రాబడిలో దాదాపు 99 శాతం వరకు జీతభత్యాలు, పెన్షన్లకే ఖర్చు పెట్టాల్సి వస్తోంది. ఉద్యోగులకు రూ. 30 వేల కోట్ల బకాయిలు ఉండగా.. గత మార్చి 31న రూ.6 వేల కోట్లు, ఈ ఏడాది మార్చిలో రూ.7 వేల కోట్లు విడుదలకు సీఎం చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్ర ఆదాయం సుమారు రూ.2,34,000 కోట్లు కాగా.. అప్పులతో కలిసి రూ.3,32,000 కోట్లు. రెవెన్యూ వ్యయం సుమారు రూ.2,56,000 కోట్లు. ఈ ఏడాది రూ. 50 వేల కోట్ల మూలధన వ్యయానికి ప్రణాళికలు రూపొందించాం. ప్రధానంగా గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన రూ. 24,819 కోట్ల బిల్లులను కూటమి ప్రభుత్వం పూర్తిగా క్లియర్ చేసింది. రాష్ట్ర ఆదాయాన్ని పెంచేందుకు కొత్త వనరులు సృష్టించాల్సిన అవసరం ఉంది. వివిధ సంక్షేమ పథకాలకు ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించింది. ఎన్టీఆర్ భరోసాకు రూ.33 వేల కోట్లు, దీపం పథకానికి రూ.2 వేల కోట్లు, తల్లికి వందనానికి సుమారు రూ.10 వేల కోట్లు, అన్నదాత సుఖీభవకు రూ. 6,600 కోట్లు కేటాయించాం." అని స్పష్టం చేశారు.

# మహిళల జోలికొస్తే క్షమించం: రాయపాటి శైలజ



**అమరావతి, ఏప్రిల్ 05 (నేటి మనదేశమ్) :** పల్నాడు జిల్లా మాచర్లలో ఒంటరి మహిళపై జరిగిన అమానుష ఘటనపై రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు జీజీహెచ్ లో చికిత్స పొందుతున్న బాధిత మహిళను ఆమె ఫోన్‌లో పరామర్శించారు. అత్యాచార ఘాతుకానికి పాల్పడిన నిందితుడిని తక్షణమే అరెస్టు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మహిళా భద్రత, రక్షణకు సంబంధించిన విషయాల్లో రాజీపడే ప్రసక్తే లేదని, మహిళల జోలికొస్తే ఎంతటి వారైనా సహించేదిలేదని శైలజ అన్నారు.

# స్త్రీ శక్తికి దన్నుగా పది సూత్రాలు: సత్యకుమార్



**అమరావతి, ఏప్రిల్ 05 (నేటి మనదేశమ్) :** సామాజిక, ఆర్థిక పరిమితులతో వివక్షకు గురవుతున్న మహిళలకు సాధికారత ద్వారా రాష్ట్ర ప్రగతిలో భాగస్వామ్యం కల్పించడానికి ప్రభుత్వం పది సూత్రాల ప్రణాళికను రూపొందించిందని ఆరోగ్య శాఖ మంత్రి తెలిపారు. 'సుదీర్ఘ కాలం పాటు రాష్ట్ర సమగ్ర ప్రగతి దిశగా రూపొందించిన నూతన జనాభా స్థిరికరణ విధానంలో భాగంలో మహిళా సాధికారత కోసం ప్రభుత్వం పది సూత్రాల ప్రణాళికను ప్రతిపాదించింది. గర్భధారణ, శిశు సంరక్షణను మహిళా హక్కుగా గుర్తించిన ప్రభుత్వం వారి జీవన గమనంలో అన్ని దశల్లో అండగా ఉంటుంది. వారికి అనుకూల వాతా వరణాన్ని కల్పిస్తుంది. మహిళల జీవనంలోని అన్ని దశ ల్లోనూ నాణ్యమైన సేవల్ని అందుబాటులో ఉంచి వారికి సమగ్ర ఆరోగ్య రక్షణ కల్పించడం, సంతాన ప్రాప్తి హక్కును సరైన విధానంలో సాకారం చేయడం, ఆర్థిక స్వావలంబన ఆటంకాలను తొల గించడం, శిశు సంరక్షణలో పురుషుల్ని భాగస్వాములు చేయడం వంటివి ఈ ప్రణాళిక ముఖ్య ఉద్దేశం' అని మంత్రి తెలిపారు.

# ఏ గన్ వచ్చినా అమరావతిని కదపలేరు: సుజనా



**విజయవాడ,ఏప్రిల్ 05 (నేటి మనదేశమ్) :** 'మావిగన్ కాదు.. ఏ గన్ వచ్చినా అమరావతిని కదిలించలేరు. జగన్‌కు స్క్రిప్ట్ ఎవరిచ్చారో తెలియ దు కానీ ఇది రాజకీయంగా ఆయనకు పెద్దనష్టం కలి గిస్తుంది' అని బీజేపీ ఎమ్మెల్యే సుజనాచౌదరి అన్నారు.

అమరావతికి చట్ట బద్ధత కల్పించటంలో, అమరావతి ఉద్యమ సమ యంలో సుజనా చౌదరి అండగా నిలిచినందుకు అమరావతి రైతులు శని వారం కానూరు లోని ఆయన క్యాంపు కార్యా లయంలో మర్యాదపూర్వ కంగా కలిశారు. ఆయనను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్రంలో విశ్రాంత విద్యుత్తు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

**- విజ్ఞాపనలతోనే హక్కులు సాధించుకుంటాం**

**- ఏపీ విశ్రాంత విద్యుత్తు ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామారావు వెల్లడి**





**విశాఖపట్నం, నేటి మనదేశమ్ ప్రతినిధి, ఏప్రిల్ 05 :** ఆంధ్రప్రదేశ్ లో విశ్రాంత విద్యుత్ ఉద్యోగులు(పెన్షనర్లు) ఎదుర్కొంటున్న సమస్యలను విజ్ఞాపనలతో పరిష్కరించు కుంటామని రాష్ట్ర విశ్రాంత విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన ప్రధాన కార్యదర్శి కే. ఎన్. వి. రామారావు వెల్లడించారు. ఆదివారం డాబా గార్డెన్స్ వైజాగ్ జర్నలిస్టుల ఫోరం ప్రెస్ క్లబ్ (వి.జే.ఎఫ్.)లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రామారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ద్వారా తమ సమస్యలను సామరస్యంగా పరిష్కరించు కుంటామన్నారు.రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విశ్రాంత విద్యుత్ ఉద్యోగులు ఉన్నారని వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని తమ కార్యవర్గం ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతుందన్నారు. మార్చి30న తిరుపతిలో రాష్ట్ర సర్వసభ్య సమావేశం జరిగిందని, ఆ సమావేశానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు సంబంధించిన విద్యుత్ పెన్షనర్ల సంఘ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు ఇతర ముఖ్యమైన సభ్యులు హాజరైనట్లు తెలిపారు. సర్వసభ్య సమావేశం అనంతరం రాష్ట్ర విశ్రాంత విద్యుత్ పెన్షనర్ల సంఘానికి జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా ఎం. కృష్ణారెడ్డిని ఎన్నుకోగా తనను జనరల్ సెక్రెటరీగా ఎన్నుకున్నారని తెలిపారు. అలాగే వర్కింగ్ ప్రెసిడెంట్ గా డి. ఆర్. ఎస్. వి. ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్లు గా ఎస్. మసిలామణి, పి. పోలినాయుడు, ఆర్గనైజింగ్ సెక్రటరీ లు ఎస్. వి. ఆర్. కృష్ణమోహన్, ఏ. ఎన్. కె. రాయుడు, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఎన్. రామ సత్యనారాయణ, కటారి శ్రీనివాసరావు, అడిషనల్ సెక్రటరీలుగా సాయిరాజు బాపిరాజు, ఎస్ నర్సింగరావు, జాయింట్ సెక్రెటరీగా హెచ్. సాయిబాబు, పప్పు మురళీమోహన్, అసిస్టెంట్ సెక్రటరీలుగా ఐ.వి. రమణ, సి.హెచ్. తిరుపతిరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రామారావు తెలిపారు. ప్రతి రెండేళ్లకు ఒకసారి కార్య వర్గానికి ఎన్నికలు జరుగుతుంటాయని, ఇందులోరాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు ప్రాతినిధ్యం కల్పించడం జరుగుతుంది అన్నారు. ఏపీ ఈపీడీసీఎల్, ఎస్పీడీసీఎల్ తో పాటు అన్ని సంస్థల్లో విశ్రాంత ఉద్యోగులకు కార్యవర్గంలో భాగస్వామ్యం కల్పించా మన్నారు. విశ్రాంతి ఉద్యోగులు అనగానే వృద్ధులని, తమ పెన్షనర్లకు ఎటువంటి సమస్య వచ్చిన విజ్ఞాపనలతోను విన్నపాలతోనూ ప్రభుత్వానికి అధికారులకు విన్నవించుకొని సామరస్య పూర్వకంగా హక్కులు సాధించుకుంటామన్నారు. ఈ సమా వేశానికి ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్న జాతీయ జర్నలిస్ట్ సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడిన కే .ఎన్. వి .రామారావు పాత్రికేయుల పక్షపాతని, తను సర్వీసు లో ఉండేటప్పుడు జర్నలిస్టులు ఎవరు వెళ్లిన వారి సమస్యలను వెంటనే పరిష్కరించేవారని గుర్తు చేశారు. పెన్షనర్ల సమస్య పరిష్కారానికి విన్నపం అనే మాటతో సమస్య పరిష్కరించుకోవాలి అన్నది మంచి ఉద్దేశం అని సంఘ సభ్యులను కొనియాడారు. సమావేశము అనంతరం విశ్రాంత విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామారావుతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా మూడుసార్లు ఉత్తమ జర్నలిస్టుగా పురస్కారాలు స్వీకరించిన అవార్డుల గ్రహీత గంట్ల శ్రీనుబాబును ఘనంగా సన్మానించారు. సంఘ సభ్యులతో పాటు సీనియర్ పాత్రికేయులు, అంతర్జాతీయ కొరియోగ్రాఫర్ ఆర్.నాగరాజు పట్నాయక్ ను ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గ సభ్యులతో పాటు కార్యవర్గ సభ్యులు పి. వి .వి. సత్యనారాయణ, జే. శ్రీరామమూర్తి, బి.గురునాధరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్. వరహాలు, జి. సత్యనారాయణ, ఎన్విరమణ, బి. అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# సోమవారం జివిఎంసి లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

**- పునర్వ్యవస్థీకరణ చెందిన 10 జోన్ లలో పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహణ**

**- జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్**



**విశాఖపట్నం ఏప్రిల్ 05 (నేటి మనదేశమ్) :** మహా విశాఖ పట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోను, పునర్వ్యవస్థీకరణ చెందిన భీమిలి, మధురవాడ, ఈస్ట్, వెస్ట్, సౌత్ ,నార్త్, పెందుర్తి, గాజు వాక, అగనంపూడి అనకాపల్లి జోన్ల కార్యాలయా ల్లోనూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" 2026 ఏప్రిల్ 6 వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించ బడునని జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు. కావున, నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణా ళిక విభాగం, నీటి సరఫరా, వీధి దీపాలు,హారికల్చర్, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై 2026 ఏప్రిల్ 6 వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర ప్రజలు అర్జీల ద్వారా సమస్యలను తెలియ పరుచుకోవచ్చునని నగర ప్రజలకు విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ తెలియచేశారు.

గమనిక: 1) జీవీఎంసీ వెస్ట్ జోన్ కార్యాలయం 52 వ వార్డు లో గల ఎన్. ఎ .డి కొత్త రోడ్డు , గౌరీ నగర్ లో పశ్చిమ నియోజకవర్గం కార్యాలయం నందు ఏర్పాటు చేయడమైనది.

2) నార్త్ జోన్ కార్యాలయం 51 వ వార్డులో మాధవధార ఉడా లేఅవుట్, ఆర్ . టి. ఎ ఆఫీస్ రోడ్డు, పంప్ హౌస్ వెనుక ఉత్తర నియోజకవర్గం కార్యాలయం లో ఏర్పాటు చేయడమైనది.

3) అగనంపూడి జోన్ కార్యాలయం 85వ వార్డులో పెదమడక, శివాలయం రోడ్డు , వినాయక టెంపుల్ సమీపములో గల రాజీవ్ గాంధీ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేయడమైనది. కావున ప్రజలు ఈ పై జోన్ల ప్రదేశాలను గమనించవలసిందిగా కోరుచూ, మిగిలిన అన్ని జోన్ల కార్యాలయాలు యధా స్థానంలో ఉన్నవని తెలియపరచడమైనది.

# మహిళలు పైన జరుగుతున్న హత్యచారాలను అరికట్టిన అధికారులు లేరా అని ప్రశ్నించిన భారత్ సమాజ్ డెవలప్ పార్టీ జాతీయ అధ్యక్షులు చింతాడ సూర్యం




**విశాఖపట్నం ఏప్రిల్ 05 (నేటి మనదేశమ్) :** హోమ్ మినిస్టర్ అనిత మ్మా మహిళలు కు ఆడ పిల్లలు కు ఇంత అన్యాయం జరిగితే మీకు తెలువదా? కొద్దిగా మేలుకోండి మ్మా మీరు ఒక మహిళా అని గుర్తు పెట్టు కోండి మహిళ లు పైన దాడులు ఆపండి కూటమి ప్రభుత్వం కళు ్ళ తెరవాలి అమరావతి సాఫ్ట్ వేర్ కంపిని లు పరిశ్రమలు అంటే సరిపోతుందా?భారత్ సమాజ్ డెవలప్ పార్టీ నుండి కూడా నివాళు లుఅర్పించు నట్లు ఆపార్టీ అధినేత చింతాడ సూర్యం తెలియ జేసారు జ్యూడిసల్ సిట్ వెయ్యాలి అని హంతకులు ఉరి తియ్యాలి ఆ కుటుంబం కు తీరని నష్టము జరిగింది కావున నష్ట పరిహారం కూడా కనీసం అయిదు కోట్లు వరకుహత్య కు గురైన మవునిక కుటంబానికి నష్ట పరిహారం చెల్లించాలి హంతకులు కుటుంబాలకు కూడా శిక్ష వెయ్యాలి అని భారత్ సమాజ్ డెవలప్ పార్టీ జాతీయ అధ్యక్షులు డిమాండ్ చేసారు.

ఈ కార్యక్రమం లో మహిళా సంఘాలు దళిత సంఘాలు ప్రజా సంఘాలు దీూణా నాయకులు కార్యకర్తలు పాల్గున్నారు న్యాయం జరిగే వరకు పోరడు తాము అని సూర్యం తెలియజేసారు.

# జీవీఎంసీలో ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**- బాబు జగజ్జీవన్ రావు గొప్ప స్వాతంత్ర సమరయోధులు, అణగారిన వర్గాల కోసం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త.**

**- జీవీఎంసీ అదనపు కమిషనర్ పిఎమ్.సత్యవేణి**



**విశాఖపట్నం, ఏప్రిల్ 05 (నేటి మనదేశమ్) :** దళిత సాధికారత కోసం జీవితాన్నే అంకితం చేసిన మహోన్నత వ్యక్తి మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ అని జీవీఎంసీ అదనపు కమిషనర్ పి ఎమ్. సత్యవేణి పేర్కొన్నారు. ఆదివారం ఆమె బాబు జగజ్జీవన్ రామ్ 119 వ జయంతి సందర్భంగా జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఆయన చిత్రపటానికి జీవీఎంసీ అదనపు కమిషనర్ పి. నల్లనయ్య, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి నరేష్ కుమార్, కార్యదర్శి బి.వి. రమణ, జోనల్ కమిషనర్ బి.రాము, ఇతర అధికారులు, సిబ్బంది లతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ అదనపు కమిషనర్ పి ఎమ్. సత్యవేణి మాట్లాడుతూ భారత మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రావు దళిత సాధికారత, కుల వివక్షన, అణగారిన వర్గాల హక్కుల కోసం తన జీవితాన్నే అంకితం చేశారని కొనియాడారు. 1908 ఏప్రిల్ 5న బీహార్ లోనే చంద్వ గ్రామంలో జన్మించారని, మహాత్మా గాంధీ స్ఫూర్తితో స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారని అలాగే సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుకు కూడా వెళ్లారని, సామాజిక కృషికి ఎంతో పాటు పద్దారని ముఖ్యంగా అంటరానితనానికి వ్యతిరేకంగాను, దళితుల సాధి కారతకోసం పని చేశారని, అంతేకాకుండా భారత ప్రభు త్వంలో సుదీర్ఘకాలం సుమారు 30 ఏళ్లు పైగా రక్షణ, వ్యవసాయ, కార్మిక , రైల్వే కేంద్ర మంత్రిగా పనిచేయడంతో పాటు ఉప ప్రధానిగా పనిచేశారని తెలిపారు. ఆయన సామాజిక న్యాయం కోసం చేసిన కృషికి గుర్తుగా ఈరోజు ఆయన జన్మదినాన్ని జరుపుకుంటున్నామన్నారు. అతి పిన్న వయస్కుడైన మంత్రిగా, అలాగే 1971 యుద్ధ సమయంలో రక్షణ మంత్రిగా కీలక పాత్ర పోషించారన్నారు.కుల వివక్షకు వ్యతిరేకంగా, దళితులు మరియు అణగారిన వర్గాల హక్కుల కోసం తన జీవితాన్ని బాబు జగజ్జీవన్ రామ్ అంకితం చేసిన మహనీయులు అన్నారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి సహాయక ఇంజనీర్ ఆఫీస్ ఇంచార్జ్ ఆనంద్, పర్యవేక్షకులు రియాజ్, అధికారులు ,ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ విఘ్నేశ్వర సేవా సంఘం అధ్యక్షుడు గంట్యాడ వెంకట రమణ ఆధ్వర్యంలో ఘనంగా భారత మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు



**విశాఖపట్నం ఏప్రిల్ 05 (నేటి మనదేశమ్) :** 27వ వార్డ్ దొండపర్తి, ఎస్.సి. కోలనీ నెహ్రూ బజార్ సమీపంలో భారత మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి శ్రీ విఘ్నేశ్వర సేవా సంఘం అధ్యక్షుడు గంట్యాడ వెంకట రమణ ఆధ్వ ర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమానికి 27వ వార్డ్ మాజీ కార్పొరేటర్ గొలగాని వీరరావు బుజ్జి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బీహార్ రాష్ట్రంలో అతి సామాన్య కుటుంబంలో పుట్టి ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో విద్యను అభ్య సించి అణగారిన వర్గాలు పట్ల పాఠశాలలో చూపుతున్న అంటరానితనాన్ని వ్యతిరేకించడమే కాక సమాజంలో కులమత బేధాలు ఉండ కూడదని, అంటరానితనాన్ని రూపుమాపాలని సామాజికంగా, రాజకీయంగా సేవ చేయడం లక్ష్యంగా పెట్టుకొని తాను భారత దేశ ఉపప్రధాని స్థాయికి ఎదిగిన మహానుభావుడు అని ఈ రోజు అందరికీ ఆదర్శనీయంగా ఉన్నా రని ఆయన అన్నారు. నేటి యువత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ను అందరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని ఆయన సూచిం చారు. అనంతరం విద్యార్థులకు నోటు పుస్త కాలు, పెన్నులు, పెన్సిల్లు, పలకా బలపాలు, మిఠాయిలు, చాక్లెట్లు, శీతల పానీయాలు,బిస్కెట్ ప్యాకెట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో 27వ వార్డ్ టీడీపీ అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లక్ష్మీ శివప్రసాద్, సేవా సంఘం సభ్యులు గంట్యాడ అప్పారావు,టేకేటి లలిత్ కుమార్, గంట్యాడ రాము, లక్ష్మణ, గోవింద్, శ్రీహరి, అనంత రామకృష్ణ, మజ్జి వెంకట సత్యనారాయణ రెడ్డి, ,చుక్కా యాదగిరి రెడ్డి,కనక మహాలక్ష్మి,పద్మ తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ పేషెంట్ కి అండగా వాసుపల్లి గణేష్ కుమార్

**ఇంటికి వెళ్లి పరామర్శించి రూ.5000లు బియ్యం బస్తా అందజేత..**



**విశాఖపట్నం, ఏప్రిల్ 05 (నేటి మనదేశమ్) :** ప్రజా సేవే పరమావధిగా నిరంతరం సేవలందించే మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మరోసారి తన దాతృత్వం చాటుకున్నారు. దక్షిణ నియోజకవర్గం 34వ వార్డు కొబ్బరి తోటకు చెందిన చింతల సత్య కొద్దికాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న విషయం వార్డు నాయకుల ద్వారా తెలుసుకొని ఇంటికి వెళ్లి ఓదార్పునిచ్చారు. 34వ వార్డు కార్పొరేటర్ తోట పద్మావతి, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీ తో కలిసి క్యాన్సర్ పేషెంట్ ను పరామర్శించి సొంత నిధులతో రూ.5000లు నగదు తో పాటు ఒక బియ్యం బస్తాను అందజేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ కి ఆమె కృతజ్ఞతలు తెలిపారుఁ. దక్షిణ నియోజకవర్గంలో పేద ప్రజలను ఆదుకునే ఒకే ఒక్క నాయకుడు వాసుపల్లి గణేష్ కుమార్ అని కొనియాడారు. నిస్వార్థ సేవలు అందిస్తూ నిత్యం పేదలకు ఆర్థిక సహాయంతో పాటు విద్యాదానం చేస్తున్న వాసుపల్లి గణేష్ కుమార్ సేవలు ప్రశంసనీయమని వార్డు నాయకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి నాయకత్వంలో తాము పని చేయడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 34వ వార్డు వాటి ప్రెసిడెంట్ మరియు మాజీ కార్పొరేటర్ తోట పద్మావతి, స్టేట్ నాయ కులు లింగం శ్రీనివాస్, లండ రమణ , జిల్లా నాయాకులు వాసుపల్లి ధనరాజు, జప్ప జ్యోతి , దూడ అప్పారావు , గల్లీ పార్వతి , అంబటి అప్పలరాజు , కారి దానియమ్మ, పోటీలా అప్పారావు, సతీరాజు , ఖ నాగమణి. లక్ష్మణ్ రావు వార్డ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and owned by K.S. Ranga Sayi and published from 8-272/9/2, VUDA Colony, Gopalapatnam, Visakhapatnam - 530027 (A.P.) Printed at SKYLINE PRESS, D.N`•.8-272/9/2, VUDA Colony, Gopalapatnam, Visakhapatnam - 530027. (A.P) Ph: 0891-2531616, Email: netimanadesamvizag16@gmail.com